సాక్షి 24|7

పెద్దపల్లి

గురువారం 31-8-2017

జీవనది గోదావరి ఎడారిని తలపిస్తోంది. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో నదిలో నీరులేదు. దీంతో 'ఖని' గణనాథుల నిమజ్జనం కష్టంగా మారింది.

–కోల్‌సిటీ(రామగుండం)

16లో▸





పుట్నూర్ పీహెచ్‌సీలో మూసిఉన్న ల్యాబ్ గది

నిర్లక్ష్యపు జబ్బు!

- వైద్యులు లేరు.. ఉన్నవారు రారు
- ఇక్కడ సిబ్బందే డ్యూటీ డాక్టర్లు
- ప్రాణాలు పోతున్నా.. మార్పు లేదు

జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ)కు నిర్లక్ష్యపు జబ్బు చేసింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే పీహెచ్‌సీల్లో వైద్యసేవలు అందకుండా పోతున్నాయి. డాక్టర్ ఉంటే స్టాఫ్ లేదు...స్టాఫ్ ఉంటే డాక్టర్ లేదు అన్న రీతిన తయారైంది పీహెచ్‌సీల దుస్థితి. డాక్టర్ లేకున్నా..ఉన్నా రాకున్నా..పేషెంట్లను పట్టించుకోకున్నా..పట్టించుకునే నాథుడే లేడు. ఇక ఏ పీహెచ్‌సీలోనూ పూర్తిస్థాయిలో సిబ్బంది లేరంటే అతిశయోక్తి కాదు. ఒక్కో పీహెచ్‌సీల్లో ఒక్కొక్కరు డాక్టర్ పాత్రను పోషిస్తుంటారు. గతంలో ముత్తారం పీహెచ్‌సీల్లో స్టాఫ్‌నర్స్ పురుడుపోస్తే బాలింత మృతి చెందినా.. పరిస్థితిలో ఇసుమంత మార్పు రాలేదు. గ్రామీణ ప్రజలకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించడానికి బుధవారం జిల్లా వ్యాప్తంగా 'సాక్షి' అన్ని పీహెచ్‌సీలను విజిట్ చేసింది. ఈ సమయంలో ఏ ఒక్క పీహెచ్‌సీ సక్రమంగా ఉన్నట్లు తేలలేదు. పైపెచ్చు వైద్యులు తప్ప అంతా వైద్యుల పాత్రను పోషిస్తున్న వారే కనిపించారు.

-సాక్షి, పెద్దపల్లి

- వివరాలు 2లో▸

పల్లెకు పోదాం చలో..చలో..



మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వచ్చే నెల 9 వరకు ఊళ్లళ్లనే ఉండాలె.. సెప్టెంబర్ ఒకటి నుంచి 9 వరకు రైతు సమన్వయ కమిటీలను ఖరారు చేయాలె.. వచ్చే వానకాలం, యాసంగి పంటలకు రైతులకు ఎకరానికి రూ.4 వేలు ఇచ్చే విధంగా ఇవన్నీ ఏర్పాట్లు చేయాలె.. 2019లో మనమే అధికారంలోకి వస్తం.. అందరికీ టిక్కెట్లిస్తా, గెలిపిస్తా.. మీరైతే వచ్చే నెల 1 నుంచి పల్లెబాట పట్టుండ్రి.

- ఈనెల 26న ప్రగతిభవన్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం కేసీఆర్

- రేపటి నుంచి ప్రజాప్రతినిధుల పల్లెబాట
- సమగ్ర భూసర్వే, రైతు సమితిలపై కసరత్తు
- కేసీఆర్ పిలుపుతో గ్రామాలకు నాయకులు
- వచ్చే నెల 9 వరకు ప్రజాక్షేత్రంలోనే నేతలు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపైనా విస్తృత ప్రచారం

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు పల్లెబాట పట్టేందుకు సమాయత్తమయ్యారు. ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమ పథకాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటున్న అధికార పార్టీ నేతలు.. వచ్చే నెల 9 వరకు ప్రజల్లోనే గడుపనున్నారు. సెప్టెంబర్ ఒకటి నుంచి 9 వరకు భూసర్వే పూర్తయ్యే వరకు నియోజకవర్గాల్లోనే ఉండాలని సీఎం ఈనెల 26న హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో సూచించారు. గ్రామ, మండల రైతు వ్యవసాయ సమితులను ఏర్పాటు చేసే క్రమంలో గ్రామాలకు తరలాలని ఆయన పిలుపునిచ్చిన సంగతి - మిగతా 2లో▸



సేవలకు అంకితం కావాలి

- వివరాలు 16లో▸

మినీ FOCUS

గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

- వివరాలు 7లో▸

క్రమబద్ధీకరణకు నోచుకోని రామగుండం బీ–థర్మల్ కాంట్రాక్టు కార్మికులు బుధవారం చిమ్నీ.. టవర్ ఎక్కి నిరసన తెలిపారు. ఒకదశలో కిందికి దూకుతామని బెదిరించారు. స్పందించిన అధికారులు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కిందికి దిగారు. - రామగుండం



చిమ్నీ ఎక్కి ఆందోళన చేస్తున్న కార్మికులు

- వివరాలు 16లో▸

భూమి ఇచ్చాం.. ఉద్యోగమివ్వండి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో ఇటీవల నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం విరాళంగా భూమిని ఇచ్చిన తమకు ఉద్యోగావకాశం కల్పిస్తామన్న హామీని అమలు చేయాలంటూ బుధవారం భూదాత మల్లెత్తుల కొమురయ్య ఆందోళనకు దిగాడు. ప్రజావసరాల కోసం ప్రభుత్వం నిర్మించే సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన వారి కుటుంబీకుల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చే అవకాశముందని, అయితే ప్రస్తుతం ఈ నియామకాల వ్యవహారం కోర్టు పరిధిలో ఉన్నందున ఇపుడు తామేమీ చెప్పలేమని విద్యుత్ అధికారులు పేర్కొంటుండడం పట్ల కొమురయ్య అసంతృప్తిని వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ లీలావతి, ఎంపీటీసీ సభ్యుడు మల్క కుమారస్వామితో పాటు నాయకులు బుర్ర అంజయ్య, శ్రీనివాస్,తిరుపతి తదితరులు అక్కడకు చేరుకుని న్యాయం జరిగేలా అధికారులతో ఎమ్మెల్యే తో మాట్లాడతామని నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

నలుగురు అనుమానితుల బైండోవర్

పాలకుర్తి(రామగుండం): బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు అనుమానిత వ్యక్తులను తహసీల్దార్ కిషన్ ప్రసాద్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై విజయేందర్ తెలిపారు. జీడీనగర్‌కు చెందిన గాశెట్టి సంజీవ్, రాజీవ్‌నగర్‌కు చెందిన జట్‌పట్ కొమురయ్య, ముద్దంగుల కొమురయ్యల తోపాటు ఈసాల తక్కళ్లపల్లికి చెందిన ముల్కల కొమురయ్యలను తహసీల్దార్ ఎదుట హాజరుపరిచినట్లు ఎస్సై వివరించారు.

‘నిర్లక్ష్యపు’ జబ్బు!

సాక్షి, పెద్దపల్లి:

జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఏ ఒక్క పీహెచ్‌లో సరిపడ వైద్యులు, సిబ్బందిలేరు. మరికొన్నింటిలో అసలు సౌకర్యాలేవు. మంథని మండలం గద్దలపల్లి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులుండగా ఒకరిని బేగంపేటకు డెప్యూటేషన్‌పై పంపించారు. ఉన్న ఒక్క వైద్యురాలు సెలవులో ఉండడంతో పేషెంట్లకే దిక్కులేకుండా పోయింది. 24 గంటలు పనిచేయాల్సిన ముత్తారం పీహెచ్‌సీలో ఒకే వైద్యుడు ఉండడం, ఓపీ చూసి గోదావరిఖనికి పోతుండడంతో రాత్రి కి నర్స్‌లే డాక్టర్లవుతున్నారు. ఆరునెలల క్రితం ఇదే ఆస్పత్రిలో డ్యూటీ నర్సు ఫోన్‌లో వైద్యునితో మాట్లాడుతూ గర్భిణికి పురుడు పోయగా రక్తస్రావమై బాలింత మృతి చెందింది. అయినా పరిస్థితిలో మార్పు లేదు. ఇక్కడ ల్యాబ్ టెక్నీయషన్ లేదు. రక్త, మూత్ర పరీక్షలు బయట చేయించుకోమంటున్నారని రోగులంటున్నారు. బేగంపేట పీహెచ్‌సీలో సరిపడా సిబ్బంది లేరు. ముగ్గురు వైద్యులకు ఒక్క ఇన్‌చార్జీ వైద్యుడు మాత్రమే ఉన్నాడు. 8 మంది సిబ్బందికి కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు. కమాన్‌పూర్ పీహెచ్‌సీల్లో ఇద్దరు వైద్యులకు ఒక్కరే ఉన్నారు. ఉన్న ఒక్కరు బుధవారం డీఎంహెచ్‌ఓ రిటైర్డ్ మెంట్ ఫంక్షన్ పేరుతో కరీంనగర్‌లోనే ఉండడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుల్తానాబాద్‌లో విష జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. డాక్టర్లు ఉన్నప్పటికి ఇతర సేవలు అందించే సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. అలాగే గర్రెపల్లి ఆస్పత్రిలో మహిళా డాక్టరు లేక పోవడంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు. నందిమేడారం ఆస్పత్రిలో సూపర్‌వైజర్, ఫార్మాసిస్టు, మూడు ఏఎన్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బసంత్‌నగర్ పీహెచ్‌సీకి ప్రతిరోజు వందమందికి పైగా రోగులు వస్తున్నారు. కాని పేషెంట్లను పరీక్షించి వ్యాధిని నిర్ధారించేందుకు డాక్టరే లేరు. ఇక్కడ సిబ్బందే డాక్టర్ల అవతారమెత్తుతుంటారు. పుట్నూర్ పీహెచ్‌సీలో రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నీషియన్ లేడు. ఇక్కడ పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్‌ను నెల రోజుల క్రితం డిప్యూటేషన్‌పై జూలపల్లి పీహెచ్‌సీకి పంపారు. రెగ్యులర్‌గా వచ్చే గర్భిణులకు చేయాల్సిన పరీక్షల కోసం బసంత్‌నగర్ పీహెచ్‌సీకి పంపుతున్నారు. రామగుండం పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ వారం రోజుల పాటు సెలవుపై వెళ్లగా, స్టాఫ్ నర్స్ రోగులను పరీక్షించి మందులను అందజేస్తున్నారు. ప్రస్తుత వ్యాధుల సీజన్‌లో మెరుగైన వైద్యం అందించాల్సిన పీహెచ్‌సీలు పూర్తి అధ్వానపు స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి.

పల్లెకు పోదాం చలో..చలో..

▶మొదటిపేజీ తరువాయి

తెలిసిందే. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 నియోజకవర్గాల్లో వచ్చే నెల 1 నుంచి 9 వరకు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు లేనిచోట పార్టీ ఇన్‌చార్జీలు స్వయంగా గ్రామాల్లో పర్యటించి, గ్రామ సభల నిర్వహణ ద్వారా రైతు వ్యవసాయ సమితి గ్రామ, మండల కమిటీలను వేయనున్నారు. వచ్చే నెల 14వ తేదీలోగా మండల, నియోజకవర్గం, జిల్లా వరకు అన్ని స్థాయిల్లోనూ ఈ కమిటీలు పూర్తిచేయాల్సి ఉన్నందునా క్షేత్రస్థాయిలో పర్యటించి కసరత్తు పూర్తి చేయనున్నారు. అదేవిధంగా భూసర్వేలో ప్రతీ మూడు గ్రామాలకు ఒక అధికారుల బృందం ఉంటుంది. దీంతో ఒక్కో ప్రజాప్రతినిధి మూడు గ్రామాలు యూనిట్‌గా పనిచేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.

సమగ్ర భూసర్వేలు ప్రాథమ్యం..: వచ్చే వానకాలం (ఖరీఫ్), యాసంగి (రబీ) సీజన్లలో సాగుచేసే రైతన్నలకు ఎకరానికి రూ.4 వేలు పెట్టుబడి కింద అందించే లక్ష్యసాధన కో సం రైతు సమన్వయ సమితుల ఏర్పాటు, సమ గ్ర భూ సర్వేలు ప్రాథమ్యంగా మారాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమం సక్సెస్ బాధ్యతలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై పెట్టినట్లు చెప్పున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్థాయిలో 15 మంది, మండల, జిల్లాస్థాయిల్లో 24 మంది చొప్పున ఎంపిక చేసేందుకు పెద్దమొత్తంలో కసరత్తు చేస్తున్నారు. సుమారుగా 16,695 మందిని ఈ కమిటీల కోసం సిఫారసు చేయాల్సి ఉండగా, అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు ఈ కార్యక్రమం కీలకంగా మారింది. ఇందుకోసం రెవెన్యూ ప్రక్షాళన, సమగ్ర భూసర్వే, రైతు సమన్వయ సమితుల ఏర్పాటు కార్యక్రమాల అమలు లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఇన్‌చార్జీలుగా ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు ఐటీ, పురపాలకశాఖల మంత్రి కె.తారకరామారావులకు బాధ్యతలు అప్పగించారు. వీరే ఆయా జిల్లాల్లో గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు రైతు సమన్వయ సమితి కమిటీల సభ్యులు, రైతుల పేర్లు సిఫారసు చేయనున్నారు. అధికార పా ర్టీ ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయి నియామకాల్లో కీలకంగా వ్యవహరించనున్నారు.

2019 ఎన్నికలపైనా మొదలైన చర్చ..: టీఆర్‌ఎస్‌ఎల్‌పీ సమావేశంలో అన్ని అంశాలపై మాట్లాడిన సీఎం కేసీఆర్ 2019 ఎన్నికలను ప్రస్తావించడం.. ఇదే సమయంలో ప్రజాప్రతినిధులు పల్లెబాట పట్టడం రాజకీయ విశ్లేషకుల్లో చర్చనీయాంశం అవుతోంది. సుమారు 10 రోజులపాటు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పల్లెబాట పట్టడం ఒక రకంగా రాజకీయ వాతావరణం వేడెక్కనుంది. రైతు సమన్వయ కమిటీలు, భూసర్వేల అంశాలతోపాటు సీఎం కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజేయాలని, సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకుంటున్న ప్రతిపక్షాల తీరును వివరించాలని కూడా నేతలకు సూచించారు. అంతేగాకుండా ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మడం లేదని, 2019లో మళ్లీ మనకే అధికారం వస్తుందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చి మళ్లీ గెలిపించుకుంటామని కూడా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 2019 టార్గెట్‌గా ప్రజాప్రతినిధులను పల్లెబాట పేరిట సన్నద్ధం చేస్తున్నారన్న చర్చ కూడా రాజకీయవర్గాల్లో సాగుతోంది.

సిస్టర్ రూతు మృతిపై

అనుమానాలు

- హత్యకేసుగా నమోదుచేసి నిందితులను అరెస్టు చేయాలి
- ప్రజాసంఘాల నిజనిర్ధారణ కమిటీ డిమాండ్

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్ చర్చిలో దైవ సేవకురాలిగా ఉన్న సిస్టర్ రూతు మృతిపై అనుమానాలు ఉన్నాయిని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కృష్ణానగర్‌లోని చర్చికి చేరుకుని వివరాలను ఆరా తీసినట్లు తెలిపారు. సిస్టర్ రూతు మరణం సహజమైనది కాదన్నారు. అనారోగ్యంతో మృతిచెంది ఉంటే ఆస్పత్రికి ఎందుకు తీసుకెళ్లలేదని.. అనుమానాస్పదంగా చనిపోతే పెంతకోస్తు మిషన్ చర్చి వారు విచారణ చేపట్టకుండా ఎందుకు పూడ్చిపెట్టారని ప్రశ్నించారు. ప్రజాసంఘాలకు విషయం తెలియజేయడానికి నిరాకరించడం.. పోలీసులను పిలిపించడంలో ఆంతర్యమేమిటన్నారు. కుటుంబసభ్యులు ఫిర్యాదు చేసినప్పటికీ నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. మృతికి సంబంధించిన అంశాలు బయటకు వచ్చేవరకు పోరాటాలు చేస్తామన్నారు. సమావేశంలో చైతన్య మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనీత, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు నలమాస కృష్ణ, తెలంగాణ ప్రజాస్వామిక వేదిక రాష్ట్ర కన్వీనర్ కోట శ్రీనివాస్, తెలంగాణ విద్యార్థి వేదిక నాయకులు మహేష్, పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు జేవీఏ ప్రసాద్. పెంచాల సతీష్, క్రాంతి, దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు గణేష్, మహేందర్, ప్రజా కళా మండలి రాంచందర్, విరసం రాజయ్య, రూతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

‘సోలార్’ కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సోలార్ ఎక్స్‌ప్లోజివ్ కాంట్రాక్టు కార్మికులు ప్రావిడెంట్‌ఫండ్(పీఎఫ్) అందజేయాలని బుధవారం ఆందోళన నిర్వహించారు. రామగిరి మండలం మస్త్యాల గ్రామ శివారులోని సోలార్ ఎక్స్‌ప్లోజివ్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులకు రెండేళ్లుగా పీఎఫ్ డబ్బులు చెల్లించడం లేదని పేర్కొంటూ ఆందోళన చేపట్టారు. 143 మంది కాంట్రాక్టు కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ ఖాతాల్లో జమచేయకుండా కాంట్రాక్టర్ వాడుకున్నాడని ఆరోపించారు. ప్లాంట్ వద్దకు వచ్చిన కాంట్రాక్టర్ నిలదీశారు. వెంటనే డబ్బులు ఖాతాల్లో జమచేయకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గురువారం ప్లాంట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు



హుజూరాబాద్ రూరల్: అది జూలై 17. సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లికి చెందిన మాడ ప్రకాశ్‌రెడ్డి(34) హుజూరాబాద్ పట్టణంలోని గాంధీ నగర్‌లో నివాసం ఉంటున్న తన సోదరుడు నిరంజన్‌రెడ్డి ఇంటికి వస్తున్నాడు. తన తల్లి వనితను ఇంటికి తీసుకెళ్లాలని ద్విచక్రవాహనంపై వేగంగా వస్తున్నాడు. బోర్నపల్లి సబ్‌స్టేషన్ వద్ద కారును ఓవర్ టేక్ చేస్తున్నాడు. రెప్పపాటులో అంతేవేగంగా ఎదురుగా లారీ వచ్చింది. ఏం జరుగుతుందో తెలిసే లోపల ప్రకాశ్‌రెడ్డిని ఢీకొట్టింది. అక్కడికక్కడే మృతి చెందాడు. తన భార్యసునీత, ఇద్దరు కూతుళ్లు అనాథలయ్యారు.

పేరుకే రాష్ట్ర రహదారి

కరీంనగర్–వరంగల్ రాష్ట్ర రహదారి. నిత్యం వందల వాహనాలు ఈ రోడ్డు వెంట నడుస్తుంటాయి. వేలాది మంది ప్రయాణిస్తుంటారు. వానపడితే బురద, ఎండకొడితే దుమ్ము. అడుగడుగునా గుంతలు. పత్తాలేని స్పీడ్ బ్రేకర్లు. ఇదీ ఈ రహదారి వెంట ప్రయాణికులు పడే నిత్య నరకయాతన. ఎన్నిసార్లు తారువేసినా అది మూన్నాళ్ల ముచ్చటే. ఈ రహదారి వెంట ప్రమాదాలు సర్వ సాధారణం.

ఆ ఒక్క కిలోమీటర్...


- కానరాని స్పీడ్ బ్రేకర్లు
- కనిపించని ప్రమాద హెచ్చరిక బోర్డులు
- నిత్యం రోడ్డు ప్రమాదాలు
- మూడునెలల్లో నలుగురు మృత్యువాత
- పలువురికి గాయాలు

- పేరుకు రాష్ట్రీయ రహదారి
- గుప్పిట్లో ప్రాణాలతో ప్రయాణం
- అడుగుకోగుంత.. తగ్గని వేగం
- హెచ్చరికలు హుష్‌కాకి..
- ప్రాణాలు గాల్లోకి..

ఇదీ వరంగల్- కరీంనగర్ రహదారి దుస్థితి

అల్గునూర్ టు హుజూరాబాద్

కరీంనగర్–వరంగల్ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతుంటాయి. తిమ్మాపూర్ మండలం అలుగునూరు మొదలుకుని హుజూరాబాద్ పట్టణం వరకు నిత్యం ఏదోఒక చోట రోడ్డు ప్రమాదాలు జరిగి కొందరు చనిపోతున్నారు. మరికొందరు క్షతగాత్రులు అవుతున్నారు.



చెట్లలోకి దూసుకెళ్లిన బస్సు (ఫైల్)

కిలోమీటర్.. నలుగురు మృతి

హుజూరాబాద్ సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ నుంచి తుమ్మనపల్లి గ్రామానికి మధ్యదూరం ఒక కిలోమీటర్. ఈ రహదారి మధ్య జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మూడునెలల వ్యవధిలో నలుగురు మృత్యువాతపడ్డారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

ఇదీ.. కారణం

హుజూరాబాద్ ఎస్సారెస్పీ కెనాల్ నుంచి తుమ్మనపల్లి మధ్య రోడ్డు అస్తవ్యస్తంగా ఉంటుంది. పేరుకే జాతీయ రహదారి అయినా పల్లెదారుల కన్నా అధ్వానంగా ఉంటుంది. అడుగుకో గుంత, కనిపించని స్పీడ్‌బ్రేకర్లు, ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ఈ దారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది.

ఈ దారి వారిది కాదట..!

ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ఏమాత్రమూ పట్టించుకోవడం లేదు. మూడు నెలల వ్యవధిలో నలుగురు మృత్యువాత పడినా వారి హృదయం చలించడం లేదు. కారణం ఆ దారితో తమకే సంబంధమూ లేదని భావిస్తున్నారు. ఇదీ జాతీయ రహదారి. స్థానికంగా ఉండేది ఆర్‌అండ్‌బీ అధికారులు. అందుకే ఇక్కడ ఏం జరిగినా తమకు సంబంధం ఉండదని చేతులు దులుపుకుంటున్నారు.

మచ్చుకు కొన్ని ప్రమాదాలు

- ఆగస్టు 20 అర్ధరాత్రి 11గంటలు. బోర్నపల్లి సబ్‌స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. హుజూరాబాద్‌కు చెందిన కందుకూరి హరికుమార్‌చారి (55) మృతి చెందాడు. బూర్ల చంద్రమౌళి తీవ్రంగా గాయపడ్డాడు.
- ఆగస్టు 7న అదే ప్రాంతంలో స్టీరింగ్ రాడ్ విరిగిన ట్రాక్టర్.. ఆర్టీసీ బస్సుకు ఎదురుగా వచ్చింది. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వేగంగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించేందుకు బస్సు డ్రైవర్ చాకచాక్యంగా వ్యవహరించాడు. బస్సును చెట్ల పొదల్లోకి మళ్లించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడారు.
- జూన్ 14 వేకువజామున 2.30గంటలు. మండలంలోని ఇప్పలనర్సింగాపూర్ గ్రామానికి చెందిన దండ సమ్మయ్య–మంజూల కుమారుడు దండ మధుకర్ (22), మానకొండూరు మండలం ఊటూరు గ్రామానికి చెందిన మోరపల్లి తిరుపతిరెడ్డి– సునీత కుమారుడు మోరపల్లి ప్రశాంత్‌రెడ్డి(23) ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై సింగాపూర్ గ్రామం వైపు వెళ్తున్నారు. అదే ప్రాంతంలోకి రాగానే.. ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఇద్దరూ అక్కడికక్కడే మృత్యువాడ పడ్డారు. ఇద్దరి తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిల్చారు.
- సింగాపూర్ గ్రామానికి చెందిన పెద్దపల్లి సదానందం రోడ్డు దాటుతుండగా కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు వస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో కార్లు, లారీలు వేగంగా వస్తున్నాయి. రోడ్డు దాటుదామంటే భయం వేస్తోంది. ఎటు నుంచి లారీ వస్తుందో..? బస్సు, కారు వస్తుందా తెలియని పరిస్థితి. అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. – ఎనగందుల ఆంజనేయులు, ప్రయాణికుడు

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



రాత్రి వేళ ఈ రోడ్డువెంట ప్రయాణించాలంటే భయమేసోంది. ఎటువంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో భయంగా ఉంది. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.
– కాసిరెడ్డి రాజమ్మ, ప్రయాణీకురాలు

suicide

సంతానం లేదని ఒకరి ఆత్మహత్య


కమలాకర్(ఫైల్)

చందుర్తి(వేములవాడ): సంతానం కలగడం లేదని కృంగిపోయిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండలంలోని జోగా పూర్‌లో విషాదం నింపింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కాదాసు కమలాకర్ (35)కు 12 ఏళ్ల క్రితం రేణుకతో పెళ్లయ్యింది. ఆమె గర్భంతో ఉండగానే చనిపోయింది. అనంతరం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కల్లూరుకు చెందిన పద్మను పదేళ్లక్రితం రెండో వివా హం చేసుకున్నాడు. సంతానం లేకపోవడంతో తీవ్రంగా మదనపడుతున్నాడు. కొద్దిరోజులుగా పద్మ అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తూ కల్లూరులోనే ఉంటోంది. పిల్లలు పుట్టడం లేదని మనస్తాపంతో గతంలోనూ కమలాకర్ క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. చికిత్స అందించగా ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. బుధవారం ఉదయం ఇంటి ఆవరణలోనే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి సరవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కడుపునొప్పితో ఒకరు..


మధునయ్య(ఫైల్)

వీణవంక(హుజూరాబాద్): మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి మధునయ్య(38) కడుపు నొప్పితో ఇంట్లో ఉరేసుకుని బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. మధునయ్య తొమ్మిదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇటీవల కడుపునొప్పి తీవ్రమైంది. ఓప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నా తగ్గకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఇంట్లోనే దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య సరిత ఉంది.

పదో తరగతి విద్యార్థిని..


సోని(ఫైల్)

ఇబ్రహీంపట్నం(కోరుట్ల): మండలంలోని కోజన్‌కొత్తూర్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని నీరటి సోని(15) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై రాంనాయక్ కథనం ప్రకారం.. సోని మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. బుధవారం పాఠశాలకు వెళ్లి సాయంత్రం ఇంటి కొచ్చింది. తల్లి రాధ బీడీలు చేస్తోంది. ఇంట్లోకి వెళ్లిన సోని ఎంతకూ బయటకు రాకపోవడంతో రాధ వెళ్లిచూడగా ఉరేసుకుంది. చుట్టు పక్కలవారు వచ్చి చూడగా.. అప్పటికే మృతిచెందిం ది. రాధ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

34.2°/25.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0


బుల్లితెర

సాక్షి TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30	స్క్రీన్‌ప్లే
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు




మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి 8 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	06	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	46	750
నందీశ్వర సాధారణ	42	350
రాజేశ్వరపురం ఏసీ	02	750
రాజేశ్వరపురం సాధారాణ	09	350
లక్ష్మీగణపతి	49	250
పార్వతీపురం	48	200
శివపురం	49	150
శంకరపురం	58	50

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.

వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	130	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్



లాభాల కాకర

Padi-Panta

జగిత్యాలఅగ్రికల్చర్: పందిరి జాతి కూరగాయల్లో కాకరకాయకు విశిష్ట స్థానం ఉంది. అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాలు అందుబాటులో ఉన్నాయి. వాటికి మార్కెట్‌లో అధికధర పలుకుతోంది. దీంతో రైతులకు కాకర సాగు లాభదాయకంగా మారింది.దీనికి ఏడాది పొడవునా డిమాండ్ ఉంటుంది. సరైన సీజన్‌లో పంట రావాలంటే ఇప్పటినుంచే కాకరసాగుకు ఉపక్రమించడం మంచిదంటున్నారు.. సిరిసిల్ల జిల్లా ఉద్యానశాఖాధికారిణి నిరోషా.



పందిర్లకు వేలాడుతున్న కాకరకాయలు

- అధిక ధర పలుకుతున్న కాకరకాయ
- ఆసక్తి చూపుతున్న రైతులు

వాతావరణం

కాకర అధిక ఉష్ణోగ్రత, కాంతిని తట్టుకోదు. పూత సమయంలో అధికఉష్ణోగ్రత ఉంటే మగపూలు ఎక్కువగా రావడమే కాకుండా కాయ తయారీ మందగిస్తుంది. గరపనేలలు, ఎర్ర నేలలు అనుకూలమైనవి. నీరు నిల్వని బరువైన నేలలు అనకూలం.



నిరోషా

ఈ రకాలు అనుకూలం..

కాకరలో తెల్ల, ఆకుపచ్చని కాయలుంటాయి. ఇవి చిన్నగా, పొడవుగా ఉంటాయి. వేసవిలో చిన్న కాయరకాలు, వర్షాకాలంలో పొడవుకాయ రకాలు కాస్తాయి. కాలానికి అనుకూలమైన రకాలను ఎంచుకోవాలి. సాధారణ రకాల్లో పూసాదోవకాసమి, కోయంబత్తూరు లాంగ్, అర్కహరిత, పూసావివేక్, ప్రియ, హైబ్రిడ్ రకాల్లో...ఎంబీటీ హెచ్–101, 102, 104, 107, శ్వేత, ఎన్ఎస్– 33, ఎన్ఎస్–431,432, బీఐటీ– 711 ఉన్నాయి. సాధారణ రకాలను సాగు చేసే రైతులు బాగా కాసే మొక్కల నుంచి పండుకాయలను సేకరించి, వాటి నుంచి విత్తనాన్ని నాటుకోవాలి.

ఇలా నాటాలి..

భూమిని 2– 3 సార్లు బాగా దున్ని గుల్లబారేట్లు చేసుకోవాలి. అరు అడుగుల దూరంలో సాళ్లు ఏర్పాటు చేసుకుని, సాళ్లలో ఎకరాకు 6– 8 టన్నుల పశువుల ఎరువును వేసుకోవాలి. ఈ సాళ్లలో 90 సెం.మీ దూరంలో రెండేసి విత్తనాల చొప్పున నాటుకోవాలి. ముందుగా పాదులు చేసుకున్నట్లయితే ఒక్కో పాదుకు 2– 3 కిలోల పశువుల ఎరువు వేసుకోవాలి. ఎకరాకు 50 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ పాదుల్లో పశువుల ఎరువుతో కలిపి వేసుకోవాలి. ఒక్కో పాదులో 2– 3 గింజలను 2 లేదా 3 చోట్ల నాటుకోవాలి. హైబ్రిడ్ రకాలైతే ఒక్క మొక్క, సాధారణ రకాలైతే 2 లేదా 3 మొక్కలను ఒక్కో పాదుకు ఉంచి మిగతావి తీసివేయాలి.

నీటి యాజమాన్యం

అవసరాన్ని బట్టి 4– 5 రోజులకొకసారి నీరందించాలి. డ్రిప్ పద్ధతిలో నీరు ఇచ్చేప్పుడు రోజుకు పాదుకు 10– 12 లీటర్ల చొప్పున నీరు వాదలాలి. మొక్కవయస్సు, ఎండ తీవ్రతను బట్టి నీరందించాలి. పందిర్లు వేసేముందే అంతర కృషి చేసి కలుపును నివారించాలి. పందిరి వేసిన తర్వాత కలుపు వస్తే వాటిపై 8 మి.లీ గ్లైఫోసేట్, 10 గ్రాముల అమ్మోనియం సల్ఫేట్‌ను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఎకరాకు 50 కిలోల యూరియా, 30 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువులను నాటిన 30 రోజుల నుంచి ప్రారంభించి, మూడు భాగాలుగా 25–30 రోజుల వ్యవధిలో పాదుల్లో వేసి నీరు పెట్టాలి. పూత దశలో 10 గ్రాముల మల్టీ–కే మందును లీటర్ నీటికి కలిపి సాయంత్రం పిచికారీ చేయాలి. వేసవిలో ఆడపూల శాతం ఎక్కువగా రావడానికి 2 గ్రాముల బోరాక్స్‌ను లీటర్ నీటికి కలిపి 3– 4 ఆకుల దశ నుంచి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.


పందిర్లపై పాకించుట

వెదురు బొంగుల పందిరి వేసి ప్లాస్టిక్ వైరుతో అల్లిన తర్వాత కాకర తీగలను గట్టి దారంతో కట్టి పైకి పాకించాలి. పందిళ్లను కనీసం ఆరు అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసుకోవాలి. కాకర గింజలు విత్తిన 40– 45 రోజులకు పూత ప్రారంభమై కాయ తయారు అవడానికి 12– 15 రోజులవుతుంది. కాయ సైజును బట్టి లేత కాయలను చూసి ముదరకముందే కోసి, మార్కెట్‌కు తరలించాలి. ప్రతి 4– 5 రోజుకోసారి కోయాలి. ఎకరాకు దిగుబడి హైబ్రిడ్ రకాలైతే 6– 8 టన్నులు, సాధారణ రకాలైతే 4– 5 టన్నుల దిగుబడి వస్తుంది.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	130	140

భవిష్యం



మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

పెద్దపల్లి : 90102 77735
పెద్దపల్లి టౌన్ : 9494494498
పెద్దపల్లి అర్బన్ : 9393746070
పెద్దపల్లి రూరల్ : 97053 46653
సుల్తానాబాద్ : 9949627020
గర్రెపల్లి : 9494722433
కాల్వశ్రీరాంపూర్ : 97053 46655
ఎలిగేడు : 97053 46657
జూలపల్లి : 94419 25698
ఓదెల : 9963 557644
ధర్మారం : 9705346606

మందుబాబుల హల్‌చల్

- పాఠశాలలో సీసాలు, తినుబండారాలు వదిలివెళ్తున్న వైనం
- ప్రహరీ లేక పశువుల సంచారం
- హరితహారం మొక్కలకు కరువైన రక్షణ



భూపతిపూర్ ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

గర్రెపల్లి: ఆ సర్కారు బడికి వచ్చే విద్యార్థులకు ప్రార్థనకు ముందే పని ఉంటుంది. మద్యం సీసాలు, గ్లాస్‌లు, కవర్లు, తినుబండారాల వ్యర్థాలు.. ఇలా అపరిశుభ్రత వాతావరణంతో ఉన్న పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా మార్చినే తర్వాతే ఆ విద్యార్థులు ప్రార్థనకు ఉపక్రమిస్తారు. ఇది సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ గ్రామ ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల పరిస్థితి. సమస్యలకు నిలయంగా మారిన పాఠశాలలో విద్యార్థుల అవస్థలు వర్ణణాతీతం. కనీస వసతులైన మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రహరీ లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. రాజీవ్‌రహదారిని ఆనుకుని చిన్న గుట్ట అంచున ఈ పాఠశాల ఉంది. శిశు నుంచి ఐదో తరగతి వరకు మొత్తం 80 మంది విద్యార్థులు తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో విద్యనభ్యసిస్తున్నారు. మద్యం దుకాణం కూడా దగ్గరలోనే ఉండడం, ప్రహరీ లేకపోవడంతో మద్యం ప్రియులు రాత్రి వేళల్లో మద్యం బాటిళ్లు, వాటర్ పాకెట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ఇతర తినుబండారాలతో పాఠశాలలోకి చేరుకుంటున్నారు. తాగిన సీసాలు, కవర్లను అక్కడే పడవేయడంతో తెల్లవారి పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఒక్కోసారి విద్యార్థులకు పగిలిన సీసాలు గుచ్చుకుని గాయాల పాలవుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు దుర్గంధం వెదజల్లి ఏకాగ్రతతో చదవలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ పాఠశాల పరిస్థితి పగటి వేళలో బడి.. రాత్రిపూట బార్‌లా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్నిసార్లు పగటి వేళ కూడా మద్యం ప్రియులు పాఠశాల సమీపంలోకి వచ్చి మద్యం సేవిస్తుండడంతో మూత్రశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు జంకుతున్నారు. పాఠశాల వెనక వైపు కూడా ప్రహరీ లేకపోవడంతో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.



"పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి ఇప్పటికే చాలాసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించాం. ప్రహరీ మంజూరవుతుందని చెబుతున్నారు. కానీ ఎప్పటికప్పుడు ఆలస్యమవుతూనే ఉంది. విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల నడుమ విద్యాభ్యాసం సాగిస్తున్నారు. వారి ఏకాగ్రత దెబ్బతినకుండా చదువులు సాగించేందుకు అధికారులు, నాయకులు సహకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలి. – విజయలక్ష్మి, హెచ్‌ఎం

హరితహారం మొక్కలకు రక్షణ ఏది..

ఇదిలా ఉంటే హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోయింది. ప్రహరీ లేకపోవడంతో పాఠశాలలో నాటిన మొక్కలు పశువులకు మేతగా మారుతున్నాయి. కొంతమంది ఏకంగా తమ పశువులను కాసింత పెద్దగా పెరిగిన మొక్కలకే కట్టి వేయడం గమనార్హం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలకు ప్రహరీ నిర్మించడంతోపాటు మద్యం బాబుల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



పెద్దపల్లి పట్టణం చందపల్లి రోడ్‌లోని పోచమ్మ ఆలయం శిథిలావస్థకు చేరుకుంటోంది. ఆలయంలో భక్తులు పూజలు నిర్వహిస్తున్నప్పటికీ అభివృద్ధి జరగడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆలయాన్ని అభివృద్ధి చేయాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010277735

న్యూస్ బాక్స్

విద్యార్థులకు సామగ్రి పంపిణీ

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులకు పలు రకాల సామగ్రిని వార్డెన్ బిక్షపతి బుధవారం అందజేశారు. ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఉన్న టై, బెల్టుతోపాటు ప్రభుత్వం నుంచి వచ్చిన బెడ్‌షీట్, ప్లేట్లు, గ్లాస్, బ్యాగ్‌లు, నోట్‌బుక్స్, జంబుకానా, పంపిణీ చేశారు. హాస్టల్‌లో చదువుకుని ఉన్నతశిఖరాలకు ఎదగాలన్నారు. ఏఎన్‌ఎం శారద, సిబ్బంది అనసూయ, సత్తమ్మ, హంస, భూవనేశ్వరి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం భోజన్నపేటకు చెందిన ముంజ శ్రీధర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.25వేల చెక్కును ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ బుధవారం అందజేశారు. శ్రీధర్ కొద్దిరోజులుగా అనారోగ్యం పాలుకావడంతో వైద్య సేవల కోసం ఈ మొత్తాన్ని అందించారు. కార్యక్రమంలో రచ్చపల్లి ఎంపీటీసీ మూల మంగ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ర్యాకల్‌దేవుపల్లిలో..

ఎలిగేడు: ర్యాకల్‌దేవుపల్లికి చెందిన బొల్లం ప్రవీణ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.17వేల చెక్కును బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజకొమురయ్య, సీనియర్ నాయకుడు తీట్ల కనుకయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

గర్రెపల్లి: గర్రెపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 6 నుంచి 10వ తరగతి వరకు అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు బుధవారం పద్మప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ సమిండ్ల రాజయ్య జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. పాఠశాలలోని 12 మంది విద్యార్థులకు రూ.17వేల విలువైన నగదు, ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమిండ్ల కిషన్‌రావు, హనుమమ్మ, రంగరావు, మాధవి, డాక్టర్ శ్రీధర్, హెచ్‌ఎం మాధవీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దీపావళిలోగా లక్ష్యాన్ని చేరుకోవాలి



మాట్లాడుతున్న డీఈవో వెంకటేశ్వర్‌రావు

ధర్మారం: మండలంలో చదువురాని, రాయటంరాని విద్యార్థులకు దీపావళిలోగా నేర్పించి జిల్లాలోనే మొదటి మండలంగా తీసుకరావాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో బుధవారం త్రీఆర్స్‌పై స్కూల్ కాంప్లెక్స్ రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డీఈవో వెంకటేశ్వర్‌రావు హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ఆంగ్లం, తెలగు, గణితంలో పూర్తిస్థాయిలో చదవటం, రాయటంతోపాటు కనీస సామర్థ్యాన్ని సాధించాలన్నారు. ఉపాధ్యాయులు మండల డీఆర్‌పీల సలహాలు సూచనలు తీసుకుంటూ విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దాలని సూచించారు. సమావేశంలో మండల విద్యాధికారి ఛాయాదేవి, నోడల్ అధికారి వేణు మనోహర్, సెక్టోరల్ అధికారి ప్రభాకర్‌రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్ల పరిశీలన



స్థలాన్ని గుర్తిస్తున్న చైర్మన్, సీఐ

పెద్దపల్లి: పెద్దపల్లిలో గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా సాగించేందుకు తగిన ఏర్పాట్లను స్థానిక సీఐ మహేశ్ నగర పంచాయతీ చైర్మన్ ఎల్. రాజయ్య బుధవారం పరిశీలించారు. మినీ ట్యాంక్‌బండ్‌లో గణేశులను నిమజ్జనం చేసేందుకు అనువైన స్థలాన్ని గుర్తించారు. దీనికోసం క్రేన్‌లను ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని స్థానిక సీఐ పేర్కొన్నారు. మధ్యాహ్నం నుంచి నిమజ్జనం కార్యక్రమం ఆరంభిస్తామని, రాత్రి 12గంటల్లోపు విగ్రహాలన్నింటినీ నిమజ్జనం చేసేలా నిర్వాహకులు ముందుకు రావాలని సూచించారు. వారి వెంట ఎస్సై జగదీశ్, నగర పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

పాల ప్రాసెసింగ్ పరిశ్రమ కోసం ప్రతిపాదనలు

- రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జగిత్యాలఅగ్రికల్చర్: పాల ప్రాసెసింగ్ పరిశ్రమను కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్, కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ రాజేశ్వర్‌రావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం ఆమ్ ఆద్మీ బీమా యోజన, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. 5లక్షల లీటర్ల సామర్థ్యంతో పాల పదార్థాల తయారీకి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 84 మంది పాల ఉత్పత్తిదారులు చనిపోగా, వారికి రూ.43.50లక్షలను అందించామని చెప్పారు. ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన మెట్‌పల్లి మండలం చిట్టాపూర్, జగిత్యాల మండలం పోరండ్ల గ్రామ విద్యార్థులకు రూ.11వేలు అందించామన్నారు. పాల ఉత్పత్తిలో రాష్ట్రంలో కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంఘం నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు. కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంఘం ఎండీ పి.శంకర్‌రెడ్డి, డైరెక్టర్లు ఎం.ప్రభాకర్‌రావు, భారతి, జగిత్యాల మేనేజర్ రవీందర్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మిపతి పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న రాజేశ్వర్‌రావు

పాడి రైతుల అభివృద్ధే ధ్యేయం

రాయికల్(జగిత్యాల): పాడి రైతుల అభివృద్ధే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ పని చేస్తోందని రాజేశ్వర్‌రావు అన్నారు. రాయికల్ మండలకేంద్రంలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాయికల్ మండలంలో 36 మందికి మంగళసూత్రాలను అందజేసినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ రాజరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

‘రజాకార్ల పాలన తలపిస్తున్న కేసీఆర్’

ధర్మారం(చొప్పదండి): ముఖ్యమంత్రి కేసీఆర్ రజాకార్ల పాలనను తలపిస్తున్నాడని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, కులసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాంతం అన్నారు. ధర్మారం పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజాస్వామ్యం ఉంటుందని భావించిన ప్రజలకు ఆనాటి రజాకార్ల పాలనను గుర్తు చేస్తోందని ఆరోపించారు. కుల సంఘాల హక్కులను కాలరాసేందుకు, అణగారిన కులాలను అణచివేసేందుకే కేసీఆర్ ముఖ్యమంత్రిగా వచ్చాడన్నారు. చీఫ్‌విప్‌గా ఈశ్వర్ దళితుల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. టీఆర్‌ఎస్ నియంత పాలనను అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల చేతిలో పతనం తప్పదన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లం మల్లేశం, సుద్దాల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొంకూరి సురేందర్‌సన్నీ, ఉమ్మిడి జిల్లా ఇన్‌చార్జి సముద్రాల అజయ్, అధ్యక్షుడు మేడి మహేష్, ప్రధాన కార్యదర్శి ఎరోళ్ల ప్రశాంత్, నియోజకవర్గ నాయకులు సుంచు మల్లేశం, రెడ్డమల్ల సత్యం, లక్ష్మణ్, మామిడిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సమాచారం

శాతవాహనయూనివర్సిటీ: మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలో తరగతులు బోధించేందుకు గెస్టు లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఇంగ్లిష్–2, కంప్యూటర్ సైన్సు–2, ఫిజిక్స్–1, కామర్స్–1, బీబీఎం–1 ఖాళీల తోపాటు పీజీ బాటనీ, ఎకానమిక్స్‌లో రెండు చొప్పున, జువాలజీ, కెమిస్ట్రీలో ఒకటి చొప్పున ఖాళీలున్నాయని చెప్పారు. 55 శాతం పీజీ మార్కులతో అనుభవం, అర్హతలున్న అభ్యర్థులు సెప్టెంబర్ 4 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 6న ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

నేటి నుంచి సమ్మేళనం

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం బొమ్మకల్‌లోని చల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాలలో గురువారం నుంచి మూడు రోజులపాటు జాతీయ వైద్య విద్యార్థుల సమ్మేళన సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహక అధ్యక్షుడు రేవంత్ షణ్ముఖ తెలిపారు. గురువారం సాయంత్రం 6గంటలకు కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ బి.కరుణాకర్‌రెడ్డి, రాష్ట్ర వైద్య మండలి చైర్మన్ రవీంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించే ఈ సదస్సులో నిమ్స్ గుండె వైద్య నిపుణుడు శేషగిరిరావు, కెయిమ్స్ చైర్మన్ చల్మెడ లక్ష్మినర్సింహరావు, డైరెక్టర్ సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ సురేందర్, వైస్ ప్రిన్సిపాల్ అనిత, ఆస్పత్రి సూపరింటెండెంట్ వాసీంఅలీ, ఫార్మా కాలేజ్ ప్రొఫెసర్ సామ్ పవన్ పాల్గొంటారని వివరించారు.

బక్రీద్ సందర్భంగా దారి మళ్లింపు చర్యలు

- సీపీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్‌క్రైం: బక్రీద్ పర్వదినం సందర్భంగా సెప్టెంబర్ 2న కరీంనగర్‌లో దారి మళ్లింపు చర్యలు తీసుకున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లిం సోదరుల ప్రార్థనకు అసౌకర్యం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

- జగిత్యాల నుంచి వచ్చే వాహనాలు రేకుర్తి క్రాస్‌రోడ్డు, శాతవాహన యూనివర్సిటీ, చింతకుంట, పద్మనగర్ మీదుగా బస్టాండ్ చేరుకోవాలి.
- చొప్పదండి వైపు నుంచి వచ్చే వాహనాలు నాఖా చౌరస్తా, పెద్దపల్లి ఫ్లైవంతెన, బద్దం ఎల్లారెడ్డి విగ్రహం, గణేశ్‌నగర్ బైపాస్ రోడ్డు, అంబేద్కర్ స్టేడియం, భగత్‌నగర్, ప్రశాంత్ లాడ్జీ మీదుగా బస్టాండ్ చేరుకోవాలి.
- పెద్దపల్లి, గోదావరిఖని వైపు నుంచి వచ్చే వాహనాలు బద్దం ఎల్లారెడ్డి విగ్రహం గణేశ్‌నగర్ బైపాస్ రోడ్డు, అంబేద్కర్ స్టేడియం, భగత్‌నగర్, ప్రశాంత్ లాడ్జీ మీదుగా బస్టాండ్ చేరుకోవాలి.
- హైదరాబాద్, వరంగల్ నుంచి వచ్చే వాహనాలు గణేశ్‌నగర్ బైపాస్, అంబేద్కర్ స్టేడియం, భగత్‌నగర్, ప్రశాంత్ లాడ్జీ మీదుగా బస్టాండ్ చేరుకోవాలి.
- హైదరాబాద్, వరంగల్ నుంచి వస్తూ పెద్దపల్లి, గోదావరిఖని, చొప్పదండి వైపు వెళ్లే వాహనాలు బద్దం ఎల్లారెడ్డి విగ్రహం, పెద్దపల్లి ఫ్లైవంతెన, నాఖా చౌరస్తా మీదుగా వెళ్లాలి.
- హైదరాబాద్, వరంగల్ నుంచి వస్తూ జగిత్యాల, సిరిసిల్ల వైపు వెళ్లే వాహనాలు ఎన్టీఆర్ విగ్రహం, పద్మనగర్ బైపాస్ రోడ్డు, చింతకుంట క్రాస్ రోడ్డు, శాతవాహన యూనివర్సిటీ, రేకుర్తి క్రాస్ రోడ్డు మీదుగా వెళ్లాలి.
- సిరిసిల్ల వైపు నుంచి వస్తూ చొప్పదండి, పెద్దపల్లి, గోదావరిఖని, హైదరాబాద్, వరంగల్ వైపు వెళ్లే వాహనాలు పద్మానగర్ బైపాస్ రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహం, బద్దం ఎల్లారెడ్డి విగ్రహం, పెద్దపల్లి ఫ్లైవంతెన, నాఖా చౌరస్తా మీదుగా వెళ్లాలి.
- 2న ఉదయం 7 గంటల నుంచి ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసేవరకూ ఈ మళ్లింపు ఉత్తర్వులు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

సమస్యలపై చర్చించకుండా సభ ముగిస్తారా..?

- ఇది సభ్యులను అగౌరవపరచడమే..
- సీఎల్పీ ఉప నేత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



సారంగాపూర్(జగిత్యాల): కొత్తగా ఏర్పడ్డ జిల్లాలతోపాటు పాత కరీంనగర్ జిల్లాలో సమస్యలు చాలా ఉన్నాయి.. జిల్లా పరిషత్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించాల్సిన అంశాలను పరిగణలోకి తీసుకోకుండా మిషన్ భగీరథ పేరుతో సమావేశాన్ని ముగించడం జిల్లా పరిషత్ సమావేశంలో పాల్గొన్న సభ్యులను అగౌరవపరచడమేనని సీఎల్పీ ఉప నేత, జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రేచపల్లి గ్రామంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. మంగళవారం పూర్వ కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశంలో ఎజెండాలో పొందుపరచిన 30 అంశాల్లో కేవలం వ్యవసాయం, వైద్యంపై చర్చ జరిపి, ఎజెండాలోని 28 అంశాలపై ఎలాంటి చర్చ లేకుండా సభను ముగించారన్నారు. ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద గ్రామాలు, పట్టణాల్లో నిర్మించిన సీసీ రోడ్ల పనులు పూర్తయి 5 నెలలవుతోందని, ఇప్పటికి చేసిన పనుల్లో సగం మాత్రమే బిల్లులు చెల్లించారని, మిగిలిన బిల్లులు అందక పనులు చేసినవారు ఇబ్బంది పడుతున్నారన్నారు. సెప్టెంబర్ నుంచి రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు కనిపించవని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని, పంచాయతీరాజ్ శాఖ వద్ద ఒక్క రూపాయి లేకపోవడంతో గ్రామాల్లో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. జెడ్పీటీసీ భూక్య సరళ, సారంగాపూర్, జగిత్యాల వైస్ ఎంపీపీలు కొండ్ర రాంచంద్రారెడ్డి, గంగం మహేష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రహీం, మండల కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసె జితేందర్, మాజీ సర్పంచ్ మోత్కూరి ప్రసాద్ పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు నవోదయ విద్యార్థులు

స్పోర్ట్స్

చొప్పదండి: చొప్పదండిలోని జవహర్ నవోదయ విద్యార్థులు ఇటీవల జరిగిన రీజనల్ స్థాయి క్రీడాపోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 26 నుంచి 3రోజులపాటు రీజనల్ స్థాయి పోటీలు జరగగా.. ఖోఖో పోటీల్లో 54 నోవదయల పరిధిలోని 410 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో అండర్ 14, అండర్ 17, అండర్ 19 విభాగాల్లో కరీంనగర్ క్లస్టర్ విద్యార్థులు విజేతలుగా నిలిచి ఓవరాల్ చాపియన్‌షిప్ గెలుచుకున్నారు. బాలుర విభాగంలోనూ అండర్ 19 విజేతగా, అండర్ 17 రన్నరప్‌గా నిలిచారు. వచ్చే నెల 5నుంచి అస్సాంలోని కోక్‌రాజ్ ఆగ్ జిల్లా నవోదయలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు పాల్గొననున్నారు.

> ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.


పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు

ప్రాజెక్ట్ రిపోర్టు

- **18,000** ఎకరాలు.. రిజర్వాయర్ వైశాల్యం
- **23** అడుగులు పూర్తిస్థాయి నీటిమట్టం
- **2.55** టీఎంసీలు నీటి నిలువ సామర్థ్యం
- **18.75** అడుగులు ప్రస్తుత నీటిమట్టం

పాలేరు.. పరవళ్లు

ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

లక్షలాది ఎకరాలకు సాగునీరు



పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.


గేట్లు ప్రత్యేకం




ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.

కొన్నాళ్లుగా కష్టాలు: సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.


గంజాయ్ ఎక్స్‌ప్రెస్..



పట్టుబడిన గంజాయి కేజీల్లో..



జీఆర్పీ పరిధిలో కేసుల నమోదు





గాడి మే గంజాయ్..

- ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా
- రైళ్లలో నిరంతర తరలింపు
- రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం
- వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

> భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

పెరుగుతున్న పట్టివేతలు: జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

'కోణార్క్'లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం- విజయవాడ- కాజీపేట- బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

వైద్యం...

పీహెచ్‌సీల్లో వెక్కిరిస్తున్న వైద్యుల కొరత

అందుబాటులో లేని సిబ్బంది

భయపెట్టిస్తున్న సీజనల్ వ్యాధులు

పెరుగుతున్న రోగుల సంఖ్య

ముందు చూపులేని వైద్యశాఖ

సిబ్బందే రోగులకు మందులిస్తున్న వైనం

వర్షాకాలం సగాని... మార్పులతో సీజ... పీహెచ్‌సీలకు పర... లేదు. పీహెచ్‌సీల్... చూపు వహించక... డెప్యుటేషన్‌పైనే ప... లు అందిస్తున్నారు... న్నారు. బుధవార... పలు ఆసక్తికర అం...



కొత్తపల్లి పీహెచ్‌సీ

కరీంనగర్

సౌకర్యాల కొరత

టవర్‌సర్కిల్(కరీంనగర్): కరీంనగర్ ఉమ్మడి మండలంలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. నగరంలోని మోర్తాజ్‌ఖాన్ ఏరియా, కట్టరాంపూర్, బుట్టి రాజారాం కాలనీలతో పాటు కొత్తపల్లి మండల కేంద్రంలో పీహెచ్‌సీలు ఏర్పాటు చేశారు.

పెరుగుతున్న రోగుల సంఖ్య...

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వస్తుండడంతో రోగుల తాకిడి కూడా పీహెచ్‌సీలకు పెరిగింది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పీహెచ్‌సీలు పనిచేస్తున్నాయి. ప్రతి రోజు ఒక్కో పీహెచ్‌సీకి 100కు పైగా రోగులు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే సరిపడా సౌకర్యాలు లేకపోవడంతో సెలయిన్ ఎక్కించేందుకు, ఇంజక్షన్ చేసేందుకు ఇబ్బందిగా మారుతోంది. రోగుల సంఖ్య పెరిగినప్పటికీ సెలాయిన్స్, ఆంటిబయోటిక్స్ కొరత ఉంది. ఆసుపత్రి పరిసరాలు బాగానే ఉన్నా టాయిలెట్లు కంపు కొడుతున్నాయి. పరిశుభ్రత లోపించినట్లు రోగులు చెబుతున్నారు.

జగిత్యాల

సమస్యల ఆస్పత్రులు



రాయికల్‌లోని 30 పడకల ఆస్పత్రి

జగిత్యాల: జగిత్యాల నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ముఖ్యంగా ఈ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరతతో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజల కోసం ప్రభుత్వం పీహెచ్‌సీలను ఏర్పాటు చేసినప్పటికీ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. జగిత్యాల నియోజకవర్గంలో మూడు పీహెచ్‌సీలు ఉన్నాయి. కల్లెడ, సారంగాపూర్ మండల కేంద్రంలో, రాయికల్ మండల కేంద్రంలో పీహెచ్‌సీలు ఉన్నాయి. ఇందులో సారంగాపూర్ మండలంలో 24/7 ఆస్పత్రి కాగా రాయికల్ 30 పడకల ఆస్పత్రి కలిగి ఉంది. కల్లెడ ఆస్పత్రిలో ముగ్గురు వైద్యులుండాల్సి ఉండగా ఒక్కరే ఉన్నారు. మొత్తం 12 సబ్ సెంటర్లలో సబ్‌సెంటర్లు ఉన్నాయి. ఇద్దరు ఏఎన్ఎంలు ఖాళీగా ఉన్నాయి. ఐదుగురు సూపర్‌వైజర్లకు ఇద్దరే ఉన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని 27/7 ఆస్పత్రిలో ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒక డాక్టరే ఉన్నారు. 16 మంది ఏఎన్ఎంలు ఉండాల్సి ఉండగా నలుగురు ఖాళీగా ఉన్నారు. హెల్త్ అసిస్టెంట్లు పోస్టులు మూడు ఖాళీగా ఉన్నాయి. ఇది 24 గంటలు ఉండే ఆస్పత్రి కావడంతో దీనికి నిత్యం 30–40 మంది రోగులు వివిధ గ్రామాల నుంచి వస్తుంటారు. వైద్యులు లేకపోవడంతో నర్సులే చిన్నపాటి వైద్యం చేసి మందులు అందజేస్తారు. రాయికల్ పీహెచ్‌సీ 30 పడకల ఆస్పత్రి కావడంతో రోగుల తాకిడి ఎక్కువగా ఉంది. ఇందులో ఐదుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా రెండు ఖాళీగా ఉన్నాయి. రెండు ఏఎన్ఎంలు ఖాళీగానే ఉన్నాయి.

సిరిసిల్ల

ప్రాణాలతో చెలగాటం

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల నియోజకవర్గంలో 8 ఆరోగ్య కేంద్రాలున్నాయి. పట్టణంలోని అంబేద్కర్‌నగర్, సుందర య్యనగర్, తంగళ్లపల్లి, నేరెళ్ల, చీర్లవంచలో పోత్గల్, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేటలో పీహెచ్‌సీలు పని చేస్తున్నా యి. అన్ని పీహెచ్‌సీల్లో ఏఎన్ఎంల కొరత ఉంది. కొన్నింటిలో ల్యాబ్‌టెక్నీషియన్స్, సీహెచ్‌వోల కొరత ఉంది. సిరిసిల్ల అంబేద్కర్‌నగర్‌లో పర్మినెంట్ వైద్యుడు అందుబాటులో లేడు. దీంతో చాలా రోజులుగా రోగులు ఇబ్బందులు పడుతున్నారు. సమయానికి వైద్యుడు రాక గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. గిరిజనులు ఎక్కువగా ఉండే ఎల్లారెడ్డిపేట పీహెచ్‌సీలో పాము, కుక్క కాటు మందులు అందుబాటులో లేవు.



శిథిలావస్థలో సిరిసిల్ల అంబేద్కర్‌నగర్ పీహెచ్‌సీ

కాలంచెల్లిన మందులు

పట్టణంలోని సుందరయ్యనగర్‌లో కాలం చెల్లిన మందులనే పంపిణీ చేస్తున్నారు. మందులు కాల వ్యవధి తీరడానికి నెల రోజుల ముందే వాటిని రోగులకు పంపిణీ చేయవద్దన్న నిబంధన పాటించడం లేదు. సెప్టెంబర్ వరకే కాలం తీరనున్న మందుల పంపిణీ యథేచ్ఛగా సాగుతోంది. అయితే జిల్లా వ్యాప్తంగా మందుల కొరత లేదని డీఎంఅండ్‌హెచ్‌వో రాపెల్లి రమేశ్ తెలిపారు.

మానకొండూర్

ప్రసూతికి పట్టణానికే..

మానకొండూర్: నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే గర్భిణుల ప్రసూతి అవసరాలకు పీహెచ్‌సీల్లో గైనకాలజిస్ట్ లేకపోవడంతో ప్రసూతికి పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. నియోజకవర్గంలో మానకొండూర్, వెల్ది, శంకరపట్నం, తిమ్మాపూర్ మండలాలతోపాటు చిగురుమామిడిలో పీహెచ్‌సీలు ఉన్నాయి. మానకొండూర్ పీహెచ్‌సీ ఇరుకుగా ఉండడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి మొత్తం సామగ్రితో నిండుకుంది. రోగుల తాగునీటి అవసరాలు తీర్చే బోరు పనిచేయడం లేదు. ఇక్కడ గైనకాలజిస్టు ఉన్నా, సిజేరియన్‌కు కరీంనగర్‌కే రెఫర్ చేస్తున్నారు.శంకరపట్నంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. ఆపరేషన్ పరికరాలు అందుబాటు లో లేవు. తిమ్మాపూర్ పీహెచ్‌సీ రోగులకు అందుబాటులో లేదు. 15 బెడ్లు ఉండాల్సి ఉండగా, 7 మాత్రమే ఉన్నాయి. హుస్నాబాద్ నియోజకవరక్గంలోని చిగురుమామిడి పీహెచ్‌సీలో జ్వరపీడితుల సంఖ్య సాధారణంగా ఉంది. గైనకాలిజిస్టు, మత్తు డాక్టరు అందుబాటులో లేరు.



ఇరుకుగా ఉన్న మానకొండూర్ పీహెచ్‌సీ

పెద్దపల్లి

మందులున్నా ఇచ్చేవారు లేరు

పెద్దపల్లి: నియోజకవర్గంలో 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఆయా ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని పంపిణీ చేసే సిబ్బంది సంఖ్య తక్కువగా ఉంది. పెద్దపల్లి మండలంలో రాగినేడు, రాఘవాపూర్ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. కాలవ్రశ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రిలో సేవలు అంతంత మాత్రమే లభిస్తున్నాయి. ఇక్కడికి ఎక్కువగా జ్వరపీడితులు, కుక్కకాటు, తేలుకాటు, పాముకాటుకు వైద్యం కోసం వస్తుంటారు. వీరికి కావలసిన వైద్యచికిత్స అందుబాటులో లేకపోవడంతో ప్రాణాలు చేతిలో పెట్టుకుని కరీంనగర్‌కు పరుగు తీస్తున్నారు. ఆసుపత్రిలో ప్లేట్‌లెట్ కౌంటింగ్ మిషన్ నిరుపయోగంగా ఉంది. సుల్తానాబాద్ ఆస్పత్రిలో నాల్గవ తరగతి ఉద్యోగుల ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. గర్రెపల్లి ఆస్పత్రిలో మహిళా డాక్టరు అందుబాటులో లేరు. ఎలిగేడు పీహెచ్‌సీలో షుగర్ మాత్రలు అందుబాటులో లేవు. ధర్మారం మండల నందిమేడారం ఆస్పత్రిలో సూపర్‌వైజర్, ఫార్మాసిస్టు, ముగ్గురు ఏఎన్ఎంల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.



పెద్దపల్లి మండలం రాఘవాపూర్ పీహెచ్‌సీ

నిర్లక్ష్యపు జబ...

మంథని: నియోజకవర్గంలో గద్దలపల్లి, ... పూర్, బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేం... గద్దలపల్లి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ... ఉండగా ఒకరిని బేగంపేటకు డెప్యుటేష... ఉన్న ఒక్కరు సెలవుపై వెళ్లారు. ముత్తా... గంటలు పనిచేయాలి. ఒక్కడే వైద్యుడ... ఉండడంతో ఆయన ఉదయం ఓపీ సేవ... వెళ్తున్నాడు. అత్యవసర పరిస్థితుల్లో డ్యూ... న్నారు. ఇక్కడ ఆరునెలల క్రితం డ్యూటీ... డుతూ గర్భిణికి పురుడుపోసింది. రక్త... మృతి చెందింది. ఇంత జరిగినా ఇక్కడ... ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో రక్త... బయటకు చీటి రాస్తున్నట్లు రోగులు తె... ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సరిపడా... డివిజన్‌లోని పీహెచ్‌సీల్లో గడిచిన మూ... మంది జ్వరపీడుతులకు మలేరియా పరీ... రకాల మందులు అందుబాటులో ... లేదని రోగులు ఆరోపిస్తున...


కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

చోద్యం

...కి వచ్చింది. వారం రోజులపాటు వర్షాలు ముసురుకున్నాయి. వాతావరణ ...నల్‌వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంత రోగులు ...గు తీస్తున్నారు. తీరా అక్కడికి వెళ్లాక వైద్యులు అందుబాటులో ఉండడం ...ల్లో వైద్యులకొరత తీవ్రంగా ఉంది. వర్షాకాల వ్యాధులపై వైద్యశాఖ ముందు ...పోవడంతో రోగులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. చాలా ప్రాంతాల్లో వైద్యులు ...ని చేస్తున్నారు. దీంతో అక్కడి సిబ్బంది, నర్సులే రోగులను పరీక్షించి మందు ... చేసేదేమిలేక రోగులు అక్కడి నుంచి ప్రయివేటు ఆస్పత్రికి పయనమవుతు ...ం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పీహెచ్‌సీలను 'సాక్షి' విజిట్ చేయగా ...శాలు వెలుగులోకి వచ్చాయి..

వేములవాడ

రోగులు ఎక్కువ... వైద్యులు తక్కువ

వేములవాడ: వేములవాడ నియోజకవర్గంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. నియోజకవర్గంలోని వేములవాడ తోపాటు చందుర్తి, కోనరావుపేట తోపాటు చొప్పదండి నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి మండల కేంద్రంతో పాటు విలాసాగర్, కొదురుపాకలో పీహెచ్‌సీలు ఉన్నాయి. వ్యాధుల సీజన్‌కాబట్టి ఎక్కడ చూసినా రోగులతో కిటకిటలాడుతున్నాయి.వేములవాడ పీహెచ్‌సీలో ఒక్కరోజే 189 మంది రోగులు వివిధ వ్యాధులకు పరీక్ష చేయించుకున్నారు. ఇందులో 100కుపై మహిళలే ఉన్నారు. కానీ ఇక్కడ గైనకాలజిస్ట్ అందుబాటులో లేరు. కోనరావుపేట ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది లేరు. ఇక్కడ వైద్యాధికారి పోస్టు కొన్నేళ్లుగా ఖాళీగా ఉంది.ఉన్న ఒక్కవైద్యాధికారి 21 గ్రామాల్లో విధులు నిర్వర్తించడం కష్టంగా మారింది.


వేములవాడ పీహెచ్‌లో రోగుల రద్దీ

ధర్మపురి

నర్సులే.. డాక్టర్లు

గొల్లపల్లి(ధర్మపురి): నియోజకవర్గంలోని పలు పీహెచ్‌సీల్లో పరిపాలన గాడితప్పింది. డాక్టర్లు లేకపోవడంతో నర్సులే వైద్యాధికారి అవతారం ఎత్తుతున్నారు. నియోజకవర్గంలో గొల్లపల్లి, ధర్మపురి, వెల్గటూరు, పెగడపల్లి మండలాల్లో పీహెచ్‌సీలు ఉన్నాయి. గొల్లపల్లి ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ప్రియాంక దీర్ఘకాలిక సెలవులపై వెళ్లారు. ఇన్‌చార్జి వైద్యాధికారి పట్టించుకోకపోవడంతో వైద్య సేవలు అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యుల లేకపోవడంతో ఇక్కడి వచ్చిన రోగులు ఇన్‌చార్జి స్టాఫ్‌నర్సు ఇచ్చిన మందులతోనే పరిపెట్టుకుంటున్నారు. ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ నిరుపయోగంగా ఉంది. వెల్గటూర్‌లో పీహెచ్‌సీలో ఇద్దరికి ఒక్క డాక్టరే అందుబాటులో ఉన్నారు.

చొప్పదండి

రక్త పరీక్షలు లేవు

చొప్పదండి: నియోజకవర్గంలో చొప్పదండి, గంగాధర, కొడిమ్యాల, మల్యాల, రామడుగు పీహెచ్‌సీలు ఉన్నాయి.ఆయా పీహెచ్‌సీల్లో కాలం చెల్లిన మందుల పంపిణీ విధానానికి చెల్లుచీటి పలికేలా ప్రభుత్వం ప్రారంభించిన ఈఔషధ్ విధానం సత్ఫలితాలనిస్తోంది. చొప్పదండి పీహెచ్‌సీలో రోగులకు మందులన్నీ ఆధార్‌కార్డు ఆధారంగా అందిస్తున్నారు. ఆస్పత్రిలో 45 మంది రోగులకు రక్త పరీక్షలు చేయగా, నెగెటీవ్ వచ్చినట్లు వైద్యులు చెప్పారు. టైఫాయిడ్ పరీక్ష కేంద్రం లేక పోవడంతో టైఫాయిడ్ జ్వరబాధితులు కరీంనగర్‌కు, ప్రయివేటు ఆస్పత్రికి వెళ్తున్నారు.

మల్యాల ఆస్పత్రి కిటకిట

మల్యాలలోని పీహెచ్‌సీకి నిత్యం 120 వరకు జ్వర పీడితులు రావడంతో ఆసుపత్రి కిటకిటలాడుతోంది. మందుల కొరత లేనప్పటికీ నెల రోజుల క్రితం ల్యాబ్ టెక్నీషియన్ బదిలీపై వెళ్లడంతో రక్త పరీక్షలు చేసే అవకాశం లేకుండా పోయింది. నెల రోజులుగా గర్భిణీ స్త్రీలకు కూడా ఎటువంటి పరీక్షలు నిర్వహించడం లేదని తెలిపారు. ఇద్దరు వైద్యులు సేవలు అందించాల్సి ఉండగా ఒక్కరే అందుబాటులో ఉన్నారు.

రామగుండం

సిబ్బందే వైద్యులు

గోదావరిఖని: రామగుండం నియోజకవర్గ పరిధిలో బసంత్‌నగర్, పుట్నూర్, రామగుండం పీహెచ్‌సీలు ఉన్నాయి. రెండు పీహెచ్‌సీల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో చికిత్సకు వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. బసంత్‌నగర్ పీహెచ్‌సీకి నిత్యం 100కు పైగా రోగులు వస్తారు. వీరిని పరీక్షించేందుకు స్థానికంగా డాక్టర్ అందుబాటులో లేరు. సిబ్బందే రోగులనుపరీక్షించి అవసరమైన మందులు అందిస్తున్నారు. పుట్నూర్ పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్ లేరు. ఇక్కడికి నిత్యం 60మందికి పైగా రోగులు వస్తుంటారు. ల్యాబ్‌టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంతో రెగ్యులర్‌గా వచ్చే గర్భిణులను పరీక్షల కోసం బసంత్‌నగర్ పీహెచ్‌సీకి పంపుతున్నారు. రామగుండం పీహెచ్‌సీలో నిత్యం 70మందికి పైగా రోగులకు పరీక్షలు చేస్తున్నారు. నిత్యం 15మందికి రక్తనమూనాలు సేకరిస్తున్నారు. అవసరం ఉన్న వారికి మందులు అందిస్తున్నారు.


బసంత్‌నగర్ పీహెచ్‌సీలో రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

మంథని

...ళ్ళ

...ముత్తారం, కమాన్... ...ంద్రాలు ఉన్నాయి. ... విధుల్లో ఉండాల్సి ...న్‌పై పంపించారు. ...రం పీహెచ్‌సీ 24 ... అందుబాటులో ...లు ముగించుకొని ...టీ నర్సులే పరీక్షిస్తు... నర్సు ఫోన్‌మాట్లా... ...స్రావమై బాలింత ... మార్పు రాలేదు. ... మూత్ర పరీక్షలు ...లిపారు. బేగంపేట ... సిబ్బంది లేరు. ...డు మాసాల్లో 350 ...క్షలు చేశారు. అన్ని ...ఉన్నా ఇవ్వడం ...న్నారు.


కమాన్‌పూర్ ఆస్పత్రిలో వైద్యాని కోసం వేచియున్న రోగులు

కోరుట్ల

అంతా.. డెప్యుటేషనే..!

కోరుట్ల: కోరుట్ల నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ డెప్యుటేషన్‌పై పనిచేస్తున్న సిబ్బంది ఉన్నారు. రెగ్యులర్ డాక్టర్లు, స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ కాకపోవడంతో రోగులకు అవస్థలు తప్పడం లేదు. కోరుట్ల మండలంలోని అయిలాపూర్ పీహెచ్‌సీలో బుధవారం 62 మంది పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు.డాక్టర్, కంపౌండర్, ఆరోగ్య విస్తరణ అధికారి డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు. రెండు స్టాప్‌నర్సు పోస్టులు, ఫార్మాసిస్టు పోస్టు ఖాళీగా ఉన్నాయి. మల్లాపూర్ పీహెచ్‌సీలో బుధవారం 66 మంది ఔట్‌పేషేంట్లను పరీక్షించారు. ఇక్కడ ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒక్కరు మాత్రమే పనిచేస్తున్నారు. మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ పీహెచ్‌సీలో బుధవారం ఓపీ 25 ఉంది. ఇన్‌పేషేంట్లు 10 మంది ఉన్నారు. రెగ్యులర్ డాక్టర్, స్టాఫ్ నర్సు, పార్మాసిస్టు ఉన్నారు. ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు ఉండాలి. ఒక్కరు సెలవులో ఉన్నారు. ఇంకో డాక్టర్ పోసు నింపలేదు. బుధవారం 80 మంది ఔట్‌పేషేంట్లను పరీక్షించారు.


మల్లాపూర్ పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న అధికారులు

హుజూరాబాద్

హెడ్‌నర్సే ఫార్మసిస్ట్

హుజూరాబాద్: వారంరోజులు కురిసిన వర్షానికి సీజనల్‌వ్యాధులు పెరిగిపోయాయి. నియోజక వర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగుల సంఖ్య ఎక్కువైంది. హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్ పీహెచ్‌సీ పరిధిలో 11 సబ్‌సెంటర్లు ఉండగా, రోజుకు 30 నుంచి 40 మంది రోగులు జ్వరం, జలుబు, ఒళ్లు నొప్పులతో వస్తున్నారు. వీణవంక మండలంలో చల్లూరు, వీణవంక పీహెచ్‌సీలు ఉన్నాయి. వీణవంకలో ఒక్కడే వైద్యుడు ఉన్నాడు. చల్లూరులో ఇదే పరిస్థితి. జమ్మికుంట మండలంలోని వావిలాల పీహెచ్‌సీ పరిధిలో 12సబ్‌సెంటర్లు ఉండగా నిత్యం 60 నుంచి 70 మంది వస్తున్నారు. మూడు నెలలుగా ఒక్కరే వైద్యుడు విధులు నిర్వహిస్తున్నాడు. దీంతో రోగులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. సైదాపూర్ పీహెచ్ పరిధిలో 10 సబ్‌సెంటర్లు ఉన్నాయి.4 నెలలుగా ఫార్మసిస్ట్ లేకపోవడంతో హెడ్‌నర్సు ఫార్మసిస్ట్ విధులు నిర్వహిస్తోంది. ఇల్లందకుంటలో ఉన్న పీహెచ్‌సీలో అన్ని సదుపాయాలు ఉన్నాయి. రెండు రోజులుగా రోగుల తాకిడి ఎక్కువగా ఉందని వైద్యులు తెలిపారు.



వైద్యుని పోస్టు అవసరమున్న వీణవంక పీహెచ్‌సీ

పెద్దపల్లి | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి


పేడ తొలగిస్తున్న జీఎం విజయ్‌పాల్‌రెడ్డి

గోదావరిఖని(రామగుండం): సింగరేణి ప్రభావిత గ్రామమైన మేడిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆర్జీ–1 జీఎం వి.విజయ్‌పాల్ రెడ్డి స్కూల్ బ్యాగులను బుధవారం పంపిణీ చేశారు. మేడిపల్లి గ్రామంలో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రహదారులను శుభ్రం చేశారు. పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారాన్ని తొలగించి మొక్కలు నాటారు. గ్రామస్తులకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎస్‌ఓటూజీఎం త్యాగరాజు, మేడిపల్లి పీఓ నరేందర్, సివిల్ డీజీఎం నవీన్, ఫిట్ ఇంజినీర్ కె.యాదయ్య, అధికారుల సంఘం ఆర్జీ–1 అధ్యక్షుడు పొనుగోటి శ్రీనివాస్, యాక్టింగ్ మేనేజర్ తిరుపతి, ఎస్టేట్ అధికారి హరినాథ్, కార్పొరేటర్ సుజాతరమేశ్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, పాఠశాల అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మిక కుటుంబాల ఆరోగ్యమే ధ్యేయం


పూడిక తీస్తున్న అధికారులు

యైటింక్లయిన్ కాలనీ(రామగుండం): కార్మిక కుటుంబాల ఆరోగ్యమే సింగరేణి సంస్థ ధ్యేయమని ఆర్జీ–2 జీఎం విజయబాబు అన్నారు. మహాకవి పోతనకాలనీలో బుధవారం స్వచ్ఛ పక్షోత్సవాలను నిర్వహించారు. డ్రెయినేజీ శుభ్రం చేసి, చెత్తను తొలగించడంతోపాటు మొక్కలను నాటారు. ఎస్‌ఓటూజీఎం రవీందర్, డీజీఎం సివిల్ రామక్రిష్ణ, సేవాధ్యక్షురాలు సుచిత్రరాణి, డీజీఎం పర్సనల్ ఎన్‌వీరావు, ఎన్విరాన్‌మెంట్ అధికారి రాజారెడ్డి, ఐఈడీ అధికారి చిరంజీవి పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా మంథని

ఎంపీ బాల్క సుమన్


మాట్లాడుతున్న ఎంపీ సుమన్

రామగిరి(సెంటినరీకాలనీ): మంథనిలో 70 ఏళ్లుగా జరగని అభివృద్ధి మూడేళ్ల కాలంలో జరిగిందని, ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో నడిపించడానికి ఎమ్మెల్యే మధు పాటుపడుతున్నాడని పెద్దపెల్లి ఎంపీ బాల్క సుమన్ అన్నారు. రామగిరి మండలం సెంటినరీకాలనీలోని కమ్యూనిటీ హాల్లో బుధవారం ఏర్పాటు చేసిన మంథని నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. మంథని ప్రాంత అభివృద్ధికి సీఎం కట్టుబడి ఉన్నారని తెలిపారు. మూడు సంవత్సరాల కాలంలో 3కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓటు బ్యాంకు తక్కువని మనలో మనకే గొడవలు సృష్టించి వారు లబ్ధి పొందుతున్నారని, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి వారి ఎత్తుగడలను తిప్పికొట్టాలన్నారు. రైతు సమన్వయ, గ్రామ, మండల కమిటీలను పూర్తి చేయాలని అన్నారు. ఆ తర్వాత కమిటీలకు శిక్షణ ఉంటుందన్నారు. కమిటీల నియామకంలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని, ప్రతి కమిటీలో ఐదుగురు మహిళా రైతులను భాగస్వాములను చేయాలని అన్నారు. గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, రామగుండం మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కెంగర్ల మల్లయ్య, మహిళా ఆర్గనైజర్ మూల విజయారెడ్డి, మంథని సర్పంచ్ శైలజ ఎంపీపీలు ఇనగంటి ప్రేమలత, అత్తె చంద్రమౌళి, జెడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్, రామగిరి మండల అధ్యక్షుడు పూదరి సత్యనారాయణగౌడ్, నాయకులు దేవ శ్రీనివాస్, రమేశ్, నరేష్, భాస్కర్, కుమార్‌యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరప్రదాయిని.. కాళేశ్వరం ప్రాజెక్టు

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయిని అని ఎంపీ సుమన్ అన్నారు. రామగిరి మండలం సెంటినరీకాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన యూనివర్సిటీ, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సంకల్పంతో సిద్ధి, న్యూ ఇండియా మథనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 2022 నాటికి వ్యవసాయ ఆదాయం రెట్టింపు చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం నూతన వ్యవసాయ విధానాలను చేపడుతోందని అన్నారు. ప్రధాని ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన ఉండాలనే సంకల్పంతో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని అభివద్ధి చేసేందుకు 7 సూత్రాలను సూచించారని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆత్మ పీడీ తిరుమల్‌ప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ చంద్రశేఖర్, కేవీకే శాస్త్రవేత్త బి.భాస్కర్‌రావ్, గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, మహిళా ఆర్గనైజర్ మూల విజయారెడ్డి, కమాన్‌పూర్, ముత్తారం ఎంపీపీలు ఇనగంటి ప్రేమలత, అత్తె చంద్రమౌళి, జెడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్, సర్పంచ్ లింగయ్య, ఎంపీటీసీ సభ్యురాలు ఆశాకుమారి, రైతులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో ప్రచారం చేద్దాం

- బీజేవైఎం రాష్ట్ర కన్వీనర్ వివేకానంద

పెద్దపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలపై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తూనే రాష్ట్రంలో టీఆర్ఎస్ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరుస్తామని బీజేవైఎం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వివేకానంద అన్నారు. స్థానిక సిరి ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన నియోజకవర్గ స్థాయి సెమినార్‌లో మాట్లాడారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని, గుణపాఠం ఖాయమన్నారు. జిల్లా అధ్యక్షుడు కోట రాంరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటకం సునీల్‌రావు, జిల్లా ఇన్‌చార్జి సురేశ్‌గౌడ్, నాయకులు సంజీవరెడ్డి, పిన్నింటి రాజు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎర్రోళ్ల శ్రీకాంత్, పర్శ సమ్మయ్య, జ్యోతిబసు, సుమన్, రంజిత్‌రెడ్డి, శైలేందర్, రాజు, పిట్టల రమేశ్, శివంగారి సతీష్, కందుల సదానందం, సంపత్, ఉప్పు కిరణ్, రమణారావు, సదయ్య, సాగర్ పాల్గొన్నారు.

మనోచైతన్యకు చేయూత


ఆర్థికసాయం అందిస్తున్న రియాజ్ అహ్మద్

గోదావరిఖనిటౌన్(రామగుండం): స్థానిక గాంధీనగర్‌లోని మానసిక వికలాంగుల కేంద్రం మనోచైతన్యకు సింగరేణి కార్మిక సంఘం హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆర్టీ–1 ఎస్‌ఓటూ జీఎం త్యాగరాజు సమక్షంలో 5వేల ఆర్థికసాయాన్ని బుధవారం అందించారు. నిర్వాహకుడు డి.కృష్ణకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణ@టెస్టింగ్ క్యాంప్

- స్కౌట్స్ అండ్ గైడ్స్ హాజరు
- రాష్ట్రపతి అవార్డు దిశగా ప్రత్యేక శిక్షణ


శిక్షణలో విద్యార్థులు

గోదావరిఖనిటౌన్(రామగుండం): క్రమశిక్షణకు మారుపేరుగా తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్‌ను గోదావరిఖని బేడెన్‌పావెల్ పార్క్‌లో నిర్వహిస్తున్నారు. 5రోజులపాటు నిర్వహించే ఈ క్యాంప్‌కు భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ సోపాన్‌లలో వీరు శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణలో ఉత్తీర్ణులైన విద్యార్థులు గవర్నర్, రాజ్యపురస్కార్ అవార్డుకు ఎంపికవుతారు. అనంతరం రాష్ట్రపతి అవార్డు శిక్షణ ఉంటుంది. ఈ క్యాంప్‌లో శిక్షణతోపాటు నిత్య జీవితంలో ఎలా నడుచుకోవాలో, విద్యార్థులకు ఉండాల్సిన సేవ, ఇతర ముఖ్య అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. నిజ జీవితంలో మనిషి ఎదుర్కొనే కష్టాలను ఎలా అధిగమించాలో నేర్పుతూ ఉత్తమ విద్యార్థులుగా తయారు చేస్తున్నారు. ఈ క్యాంప్ కోసం రాష్ట్ర, ప్రాంతీయ, స్థానికంగా ఉన్న కౌన్సిలర్స్, మాస్టర్స్, రోవర్స్, ప్రత్యేక శిక్షకులు సుమారు 50 మందికిపైగా ప్రత్యేక బృందాలుగా శిక్షణ ఇస్తున్నారు.

శిక్షణలోని అంశాలు

రోప్ నాటింగ్, టవర్ మేకింగ్, జెండా మేకింగ్, అథ్లెటిక్స్, గార్డ్‌నర్, స్విమ్మింగ్, కుక్, సామాజిక అవగాహన, పరిశుభ్రత, తెలివితేటలు, సేవాభావం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, ఆరోగ్య పరిరక్షణ, గ్రామల్లో సేవ, విద్యలో రాణించడం, ఇతర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రత్యేక సర్టిఫికెట్లు అందిస్తారు.

చాలా బాగుంది



ఐదు రోజుల టెస్టింగ్ క్యాంప్ ఎంతో బాగుంది. పలు జిల్లాల విద్యార్థులతో స్నేహం, శిక్షణ ఉండడంతో కొత్తకొత్త అనుభవాలు పరిచయమౌతున్నాయి.

– సాహస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఎన్నో విషయాలు తెలుస్తున్నాయి



దేశ, ప్రపంచ విషయాలతోపాటు విద్య, సేవాపరంగా, వ్యక్తిత్వాన్ని ఎలా రూపుదిద్దుకోవాలో ఈ క్యాంప్‌లో తెలుస్తున్నాయి. శిక్షణతో క్రమశిక్షణ అలవడుతుంది.

– కృష్ణప్రసాద్, మంచిర్యాల జిల్లా, శ్రీరాంపూర్

ఏఐటీయూసీతోనే కార్మిక హక్కుల సాధన


మాట్లాడుతున్న మేరుగు రాజయ్య

గోదావరిఖని(రామగుండం): సింగరేణిలో కార్మికుల హక్కుల సాధన కేవలం ఏఐటీయూసీ చేసిన పోరాటాల వల్లే సాధ్యమైందని ఆ యూనియన్ కేంద్ర కార్యదర్శి మేరుగు రాజయ్య, బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లయ్య పేర్కొన్నారు. స్థానిక భాస్కర్‌రావుభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏఐటీయూసీ కృషి ఫలితంగానే నేడు కార్మికులు మెరుగైన ఫలితాలు అనుభవిస్తున్నారని తెలిపారు. ఏఐటీయూసీలో చేరిన ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది వై.యాకయ్య, జి.సదానందం, ఐ.బాపు, కిట్టు, ఎం.రమేష్, ఎ.వెంకటేశ్వర్లు, బి.వేణుగోపాల్, ఎస్.ప్రభాకర్‌రెడ్డికి కండువాలు కప్పి ఆహ్వానించారు. సీహెచ్ శ్రీనివాస్, నాయకులు కె.రఘు, గండి ప్రసాద్, ఆర్.వెంకటస్వామి, ఆర్.లక్ష్మయ్య, ఎం.మహేష్, జి.ప్రభుదాస్, వి.పరమాత్మ, దాసరి రామస్వామి పాల్గొన్నారు.

కోల్పోయిన హక్కులు సాధించిన ఘనత టీబీజీకేఎస్‌దే

- ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): గత గుర్తింపు యూనియన్‌ల కాలంలో కార్మికులు కోల్పోయిన హక్కులను తిరిగి సాధించిన ఘనత టీబీజీకేఎస్ దక్కుతుందని యూనియన్ ఆర్జీ–2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ అన్నారు. ఓసీపీ–3 కృషి భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. వంద శాతం సింగరేణిలో ఉద్యోగాలు తెలంగాణ ప్రాంతానికే దక్కేలా చూశామన్నారు. 3400మందికి నూతన ఉద్యోగాలు, లాభాల వాటా 16 నుంచి 23 శాతం పెంచామని అన్నారు. నాయకులు నాగేశ్వర్, కొత్త సత్యనారాయణరెడ్డి, రావుల సత్యనారాయణ, ప్రభాకర్, బేతి చంద్రయ్య పాల్గొన్నారు.

గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log



b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



నిజం!


డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి





మన పెద్దపల్లి
సాక్షి
పెద్దపల్లి
గురువారం | ఆగస్టు | 31 | 2017

వెండితెర



లై
శ్రీనివాస్
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30
అర్జున్‌రెడ్డి
సంగీత
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)


పెద్దపల్లి: అమర్‌నగర్‌లో నైవేద్యాల సమర్పణ


పెద్దపల్లి: కనువిందుగా అమర్‌నగర్ గణేశ్ మండపం


పెద్దపల్లి: హనుమాన్‌నగర్ గణేశునికి డీసీపీ పూజలు

దీవించయ్యా..ఉండ్రాళ్లయ్యా..

పెద్దపల్లి/కాల్వశ్రీరాంపూర్/ఓదెల/సుల్తానాబాద్: వినాయ క నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ వినాయక మండపాల్లో పూజలు, కుంకుమ పూజలు, అన్నదానాలు నిర్వహించారు. పెద్దపల్లి హనుమాన్‌నగర్ వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో డీసీపీ విజయేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాడూరి శ్రీమాన్, రమేశ్, రాజిరెడ్డి, పాపిరెడ్డి పాల్గొన్నారు. అమర్‌నగర్‌లోని శ్రీలక్ష్మి గణపతి వినాయక మండలి నిర్వాహకుల నైవేద్యాల సమర్పణ చేశారు. కాల్వశ్రీరాంపూర్ వాసవీ ఆలయంలో కూరగాయలదో వినాయకున్ని పూజించారు. ఊశన్నపల్లెలో కుంకుమ పూజలు చేశారు. ఓదెల మండలం కొలనూర్, ఓదెల, శానగొండ, కనగర్తి, ఉప్పరపల్లె గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేసి అన్నదానాలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ గంట రాములు, ఉపసర్పంచు పల్లె ఓదెలు పాల్గొన్నారు. సుల్తానాబాద్ గాంధీనగర్‌లో మహిళలు గోమాతకు పూజలు నిర్వహించారు. సుభాష్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ అన్నయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పుష్పలత పాల్గొన్నారు.


పెద్దపల్లి: కమ్మరివాడలో కొలువైన గణనాథుడు

ఓదెల మల్లన్న ఆలయ చైర్మన్ యాదవులకే కేటాయించాలి


మాట్లాడుతున్న పెగడ రమేశ్

పెద్దపల్లిరూరల్: జిల్లాలో పెద్ద ఆలయంగా ఉన్న ఓదెల మల్లికార్జునస్వామి ఆలయ చైర్మన్ పదవిని యాదవులకే ఇవ్వాలని యాదవ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పెగడ రమేశ్‌యాదవ్ కోరారు. యాదవుల ఆరాధ్యదైవమైన మల్లన్న ఆలయ అధ్యక్ష పదవిని ఇప్పటివరకు యాదవులకు కేటాయించలేదని, ఈసారైనా పదవిని కట్టబెట్టి న్యాయం చేయాలన్నారు. నాయకులు రాజం మహంతకృష్ణ, దారవేన పోచం యాదవ్, డైరెక్టర్ టి.మల్లేశం, మేడిదుల రాజ్‌కుమార్, తొట్ల శ్రీనివాస్, చిలుక అనిల్, ఆవుల సంతోశ్, రమేశ్, నర్ల పెదపోచాలు, సంకరి రాజన్న పాల్గొన్నారు.

హక్కులతోపాటు బాధ్యతలు

కాల్వశ్రీరాంపూర్: ప్రతి పౌరుడు హక్కులతోపాటు బాధ్యతలు ఉంటాయనే విషయం విస్మరించొద్దని తహసీల్దార్ రామ్మోహన్ అన్నారు. మండలంలోని గంగారం దళితకాలనీలో పౌరహక్కుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. పౌరులు హక్కులు రాజ్యాంగం కల్పించిన అనుభవిస్తూ బాధ్యతలు నేరవేర్చాలని తద్వారా సమాజ సంక్షేమానికి తనవంతు కర్తవ్యాన్ని పాటించాలని అన్నారు. ఎంపీడీవో సురేశ్, ఆర్ఐ ధనలక్ష్మి, వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, వీఆర్వో పాల్గొన్నారు.

ఖర్జూర మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ మండలం మడిపెల్లిలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో 300 ఖర్జూర మొక్కలు నాటారు. ఎక్సైజ్ ఎస్సై విజేందర్, హెడ్ కానిస్టేబుల్ పాషా, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. గౌడ కులస్తులు ఖర్జూర చెట్లను సంరక్షించి ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేది క్రీడలే

పెద్దపల్లిఅర్బన్: విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేది క్రీడలేనని, వాటిల్లో రాణించి ప్రతిభను చాటుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిస్తున్న జోనల్‌స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. మానసిక ఎదుగుదలకు క్రీడలు తోడ్పడతాయన్నారు. పట్టుదలతో రాణించి జిల్లా పేరును జాతీయవ్యాప్తం చేయాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పరిధిలోని ధర్మారం, సుల్తానాబాద్, పెద్దపల్లి మండలాలకు చెందిన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. పీఈటీలు కిష్టయ్య, షఫీ, శ్రీనివాస్, సత్యనారాయణ, భాస్కర్, తదితరులు క్రీడా పోటీలను పర్యవేక్షించారు.


జోనల్ స్థాయి క్రీడల్లో తలపడుతున్న జట్లు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

గర్రెపల్లి: పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. భూపతిపూర్‌లో బుధవారం సింధూ రైస్‌మిల్లులో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారాన్ని చేపడుతుందని, దీనిని విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడవెల్లి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నగునూరి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

వెయ్యి కోట్లు కేటాయించాలి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మిక పారిశ్రామిక సహకార సంఘం కార్పొరేషన్‌కు వెయ్యి కోట్లు కేటాయించాలని కౌండిన్య సర్వాయిపాపన్న సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్పొరేషన్ బలోపేతానికి సీఎం కేసీఆర్ చర్యలు తీసుకోవాలని కోరారు. మండల కన్వీనర్‌గా ఏరుకొండ రమేశ్‌గౌడ్, కోకన్వీనర్ బండారి లక్ష్మణ్‌ల గౌడ్‌లను నియామకం చేశారు. బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మొల్గూరి అంజయ్య గౌడ్, ఎంపీటీసీ చంద్రమౌళిగౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బుర్ర శ్రీనివాస్‌గౌడ్

ఇద్దరి బైండోవర్

ఎలిగేడు: ఎలిగేడుకు చెందిన పాత నేరస్తులైన కోట చిన్న రాజయ్య, కోట సమ్మయ్యలను బుధవారం తహసీల్దార్ సురేశ్ ఎదుట బైండోవర్ చేసినట్లు జూలపల్లి ఎస్సై కె.దేవేందర్ తెలిపారు.

పెయిన్‌కిల్లర్స్‌తో అనర్థాలు

ఓదెల: పెయిన్‌కిల్లర్స్ మాత్రలతో రోగులకు అనర్థాలు కలగుతాయని నిజాం ఇనిస్టిట్యూట్ డాక్టర్ ఎం. నాగేశ్వర్‌రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పెయిన్‌కిల్లర్స్ మాత్రలు, సెల్‌ఫోన్ రేడియేషన్స్ అనర్థాల నివారణకు సూచనలు ఇచ్చారు. ఎంపీడీవో బి.సత్తయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

సాక్షరభారత్ కోఆర్డినేటర్ల నిరసన

జూలపల్లి: తమ డిమాండ్ల సాధనకు సాక్షర భారత్ కోఆర్డినేటర్లు రెండో రోజు నిరసనను బుధవారం కొనసాగించారు. తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో శ్రీనివాస్‌లకు వినతిపత్రం అందించారు. మండల కోఆర్డినేటర్ మారం వెంకటరమణ, అన్ని గ్రామాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ధర్మారంలో..

ధర్మారం: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సాక్షరభారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్లు బుధవారం నిరసన తెలిపారు. మండల కోఆర్డినేటర్ మహేందర్, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

Zone Guide

9న లోక్ అదాలత్

పెద్దపల్లిఅర్బన్: లోక్ అదాలత్, లీగల్ లిటరసీ క్యాంపును సెప్టెంబర్ 9న నిర్వహించనున్నట్లు మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ పట్టాభి రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ కేసులు, గృహహింస కేసులు, భూఆక్రమణ కేసులు, వివాహ సంబంధిత కేసులు, క్రిమినల్ కేసులు, ఎన్ఐ ఆక్ట్ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి తగిన న్యాయ సూచనలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

నేడు మూడు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

ధర్మారం: ధర్మారం సబ్‌స్టేషన్ పరిధిలోని మూడు గ్రామాలకు గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ధర్మారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ తిరుపతి తెలిపారు. బొమ్మారెడ్డిపల్లి, ఎర్రగుంటపల్లి, కొత్తపల్లి గ్రామాల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఏపీ స్విచ్‌లు ఏర్పాటు చేస్తున్న క్రమంలో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు వివరించారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా సుమన్

పెద్దపల్లిఅర్బన్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య మండలాధ్యక్షుడిగా కనుకుంట్ల సుమన్‌ను నియమించినట్లు జిల్లా కన్వీనర్ బాలసాని లెనిన్ తెలిపారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మండల ప్రధాన కార్యదర్శిగా కల్వల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా ఇంతియాజ్, సహాయ కార్యదర్శిగా రాకేశ్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు ఒద్దిమాని రాజశేఖర్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా అనంతరెడ్డి

జూలపల్లి: పీఆర్‌టీయూ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గడ్డం అనంతరెడ్డి, జిల్లా మహిళ కార్యదర్శిగా ఉమాదేవి ఎన్నికయ్యారు. విద్యారంగ సమస్యలపై కృషి చేసిన అనంతరెడ్డి, ఉమాదేవిల ఎంపిక పట్ల పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు గుండ రత్నాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేశ్ అభినందించారు.

సాక్షి
గురువారం । ఆగస్టు । 31 । 2017

Portal Updates:
www.sakshieducation.com
➔ PG Diploma in Bio-Informatics (Distance) 2017-18 at OU
➔ 65 Technical Superintendent & Medical Attendant Posts at SSC
➔ Download NSIC: Accounts Officer Written Exam Admit Card

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠీ

2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరీ
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మొఢేరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. 'ప్రతీహారులు' అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం



27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పౌరులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) త్రైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మథుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేశాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్-ఉల్-యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్-ఉల్-హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో-గ్రీక్ 2) ఇండో-ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరి

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. 'శిల నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛందేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. 'సూర్య శతకం' రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిద్యాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి-యూ-కి 4) ఫో-కో-కి

46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. 'రాజశ్రీ' ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.

పదజాలం	అర్థం
i) రాజస్థానీయ	a) కోశాధికారి
ii) మహాబలాధీకృత	b) అమ్మకం పన్ను
iii) భాండాగారాధీకృత	c) పన్ను వసూలు చేసే అధికారి
iv) తుల్యమేయ	d) సేనాపతి
v) ధ్రువాధికరణ	e) విదేశీ వ్యవహారాలు

1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి-యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అస్సాం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

గురువారం । ఆగస్టు । 31 । 2017 సాక్షి

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ
ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.

పదో తరగతి బయాలజీ ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	**100%**	**40**

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షలో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు 4×4=16. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 2×6=12 వీటికి చాయిస్ ఉండదు.

సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 1×7=7. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. ½×10=5.

పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షలో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

The validity of the GST registration?



K
Director, DBS, Hyderabad

M

B POs, Clerks Special

1 . man maThe BankingkOmbudible to issue CP. reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2 . ing set uWho7among the follow . 500 wCurrency note of Rs. the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing caWho8among the follo . forms aWhich of the following issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4 d balanceAs per the latest audite sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt nCompensation for GST? exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . PriorityAs per the 'P' denotes _____: Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

7 have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 used for Acknowledgement of

a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

9 . N CARD the fourth letter in PAN is
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

10 registration certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11 nsUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

12 a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13 ds for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

14 our-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

15
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

16 f the US Federal Reserve is:
a) Alan Greenspan
b) Gordon Brown
c) Janet Yellen d) George Bush
e) Ben Bernanke

17 orporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
a) Aadhar b) Sakshi
c) Swadhan d) Shakthi
e) Pradhan

18 rdinance amending the Securities Contracts (Regulation) Act, 1956 deals with:
a) Operations of foreign mutual funds in India
b) Rules and regulations for issue of different securities in the capital market
c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
d) Process of converting paper based securities into electronic form
e) Only a & b

K

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c
17) b	18) c		

వేజ్‌బోర్డుపై సందిగ్ధం

- బుధవారం రాత్రి వరకు రాంచీలో కొనసాగిన చర్చలు
- కొత్తగా ఏడు రోజుల పనివిధానం ప్రతిపాదించిన యాజమాన్యం
- ససేమిరా అంటున్న జాతీయ కార్మిక సంఘాలు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న గని కార్మికుల వేతనాలు, అలవెన్స్‌ల పెంపు విషయంలో సందిగ్ధం నెలకొంది. పదో వేతన ఒప్పందం అమలు కోసం జాతీయ కార్మిక సంఘాలు, కోలిండియా యాజమాన్యం మధ్య ఇప్పటి వరకు జైపూర్, కేరళ, ఢిల్లీ, కోల్‌కతా రాంచీలలో ఎనిమిది సార్లు చర్చలు జరిగాయి. అన్నిసార్లూ అర్ధంతరంగానే ముగిశాయి. ఇప్పటి వరకు చర్చించిన అంశాలపై డ్రాఫ్ట్ తయారు చేసి కార్మిక సంఘాల ముందు ఉంచారు. దీనికి జాతీయ కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, బీఎంఎస్‌లు అంగీకరిస్తే ఈ నెల 31న(నేడు) పదో వేతనం ఒప్పందం కుదరనుంది.

> తొమ్మిదో వేతన ఒప్పందం 01–07–2011 తేదీ నుంచి 30–06–2016వ తేదీ వరకు అమలు జరిగింది. కార్మికుల, ఉద్యోగుల వేతనాలు 25 శాతం పెంచి చెల్లించారు. 01–07–2016వ తేదీ నుంచి పదో వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉంది.

యాజమాన్య వైఖరిపై కార్మిక సంఘాల ఆగ్రహం

ఏడు రోజుల పనివిధానం అమలు చేయాలని ప్రయత్నిస్తుండగా జాతీయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కార్మిక సంఘాల డిమాండ్లు అంగీకరించాలంటే, ఈ విధానానికి ఒప్పుకోవాలని ముడి పెడుతోంది. యాజమాన్యం పట్టు వీడకపోతే కార్మిక సంఘాలు ఒప్పందానికి అంగీకరించని పరిస్థితి నెలకొంది. ఏడో రోజుల పనివిధానమంటే శ్రమ దోపిడేనని, అవసరమైతే సమ్మెకు దిగుతామని కొన్ని జాతీయ కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఈ నెల 24, 25 న జరిగిన చర్చల్లో ప్రధానంగా ఏడు రోజుల పని విధానం, ఇంటి కిరాయి, అటెండెన్స్ బోనస్, అండర్‌గ్రౌండ్ అలవెన్సును వాస్తవ హాజర్లతో ముడిపెట్టడం వంటి పలు అంశాలను జాతీయ సంఘాలు అంగీకరించలేదు. ఏడు రోజుల పని విధానం ఒప్పుకుంటే కంపెనీకి రూ. 1100 కోట్లు మిగులుతాయని, అటువంటి క్రమంలో 20 శాతం ఎంజీబీని ఇవ్వగలమని యాజమాన్యం వెల్లడించగా యూనియన్‌లు నిరాకరించాయి. యాజమాన్యం దీంతో ఈనెల 29, 30వ తేదీల్లో మరో మారు డ్రాఫ్ట్ కమిటీ సమావేశం రాంచీలో నిర్వహించింది. చర్చల వివరాలు ఇంకా తెలియరాలేదు. డ్రాఫ్ట్ కమిటీలో తయారు చేసిన డిమాండ్లపై తుది చర్చల అనంతరం కోల్‌కతాలో ఈనెల 31న జేబీసీసీఐ సమావేశం నిర్వహించి 10వ వేతన ఒప్పందంపై పూర్తిస్థాయి ఎంఓయూ నిర్వహిస్తామని కోల్ ఇండియా లిమిటెడ్ ప్రకటించింది.

జాతీయ సంఘాల ప్రధాన డిమాండ్లు

1. కనీస వేతనం 50 శాతం పెంపు
2. ఇంక్రిమెంట్ రేటు 6 శాతం పెంపు
3. డీఏ 100 శాతం న్యూట్రలైజేషన్
4. అండర్‌గ్రౌండ్ అలవెన్సు పెంపు
5. ఇంటి అద్దె పెంపు కొత్త బేసిక్‌పై 10 శాతం పెంపు
6. లీవుల పరిమితిని పెంచాలి
7. ఎల్‌టీసీ, ఎల్‌ఎల్‌టీసీల పెంపు
8. వలంటరీ రిటైర్‌మెంట్ స్కీం కొనసాగింపు
9. 40 శాతం పెన్షన్ పెరుగుదల
10. గ్రాట్యూటీపై సీలింగ్ రూ.10 లక్షల నుంచి 20 లక్షలకు పెంపు
11. రిటైర్డ్ కార్మికులకు మెడికల్ సదుపాయం
12. నూతన భూగర్భ గనుల ఏర్పాటు
13. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలను పెంచి పర్మనెంట్ చేయాలి.

ఇప్పటివరకు చర్చించిన అంశాలపై డ్రాఫ్ట్ నోటు ఇలా..

- 10వ వేతన ఒప్పందం 01.07.2016 నుంచి ఐదేళ్ల పాటు కొనసాగుతుంది.
- 9వ వేతన ఒప్పంద కాలంలో ఉన్న వారందరికి దీని పరిధిలోకి వస్తారు.
- కనీస పెరుగుదల 30.06.2016న ఉన్న బేసిక్+ఎస్‌డీఏ+వీడీఏ+10 శాతం అటెండెన్స్ బోనస్ మీద 20 శాతం ఉంటుంది.
- 100 శాతం డీఏ న్యూట్రలైజేషన్ చేస్తారు.
- యాన్యువల్ ఇంక్రిమెంట్ బేసిక్ వేతనం మీద 3 శాతం ఉంటుంది.

అలవెన్సులు.

ఎ)అండర్ గ్రౌండ్ అలవెన్సు: 30.06.2016 ఉన్న బేసిక్ మీద 12.5 శాతం లెక్కించి దాని మీద 20 శాతంకలిపి వచ్చిన అమౌంట్ ఫ్రీజ్, అదేఅమౌంట్‌ను 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

బీ)స్పెషల్ అలవెన్సు 4శాతం: 01.07.2016న ఉన్న బేసిక్ మీద 4 శాతం లెక్కించి వచ్చిన అమౌంట్‌ను ఫ్రీజ్ చేసి అదే మొత్తం 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

సీ)ఇంటి కిరాయి: రూరల్ ఏరియాలో 2శాతం 01.07.2016లో ఉన్న బేసిక్ మీద లెక్కించి ఫ్రీజ్ చేసి అదే మొత్తం 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

డీ) స్పెషల్ డియర్‌నెస్ అలవెన్స్: బేసిక్ మీద 1.795 శాతం ఉంటుంది.

ఈ) ఇతర అలవెన్సులు 30.06.2016న ఏవిధంగా ఉన్నాయో అదే విధంగా 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

సోషల్ సెక్యూరిటీ స్కీం..

కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం స్థిరీకరణ మీద వేసిన కమిటీ రెకమండ్ చేసినట్లుగా రివైజ్డ్ చేసిన బేసిక్, వీడీఏ మీద యాజమాన్యం 7 శాతం చెల్లిస్తుంది. కార్మికుడి నుంచి మరో 7 శాతం రికవరీ చేస్తుంది.

కార్మిక హక్కులు పోగొట్టిన ఏఐటీయూసీ

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో హక్కులను పోగొట్టింది ఏఐటీయూసీ కార్మిక సంఘమేనని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ ఆరోపించారు. బుధవారం జీడీకే–1వ గనిపై ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గోల్డెన్ షేక్ హ్యాండ్ పేరుతో 22 వేల మందిని ఇంటికి పంపించిన ఘనత ఏఐటీయూసీదేనని విమర్శించారు. ఆస్పత్రులను మూసివేయించిందని, అండర్‌గ్రౌండ్ గనుల మూసివేత, ప్రైవేటీకరణ జరిపించిందన్నారు. నాయకులు యాదగిరి సత్తయ్య, షబ్బీర్ అహ్మద్, కనవేణి బాలయ్య, కన్నం సత్యనారాయణ, కొల్లూరి బాలయ్య, గోరుపాటి ఆనంద్, బి.మోహన్, కోండ్ర శంకర్, బండారి సాగర్, గౌహార్‌బేగ్, తూడి రామస్వామి, జూపాక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బేషరతుగా డిపెండెంట్ ఉద్యోగాలివ్వాలి



దీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మందమర్రి(మంచిర్యాల జిల్లా): షరతులు లేకుండా సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు అమలు చేయాలని సింగరేణి డిపెండెంట్ యువసేన అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ డిమాండ్ చేశారు. వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరవధిక నిరహార దీక్షలు ప్రారంభించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడారు. సభ్యులు కందుల వెంకటేశ్, బరిగల సతీష్, జాన రాజ్‌గౌడ్, ముంజం రాకేష్, కోమ్ము సమ్మయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. దీక్షలకు వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు వొడ్నాల సతీష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సంగి సంతోష్, టీడీపీ చెన్నూరు నియోజక వర్గ ఇన్‌చార్జి దుర్గం నరేష్, దళిత బహుజన పార్టీ కన్వీనర్ చీర్ల సత్యం, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజ్, సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు.

665 పోస్టులు.. 47వేల దరఖాస్తులు

బదిలీ వర్కర్ల దరఖాస్తుకు మూడు రోజులే గడువు



దరఖాస్తు చేసుకునేందుకు బారులుదీరిన అభ్యర్థులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో బదిలీ వర్కర్ల పోస్టులకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. 665 ఖాళీలు ఉండగా ఈ నెల 30వ తేదీ వరకు 47 వేల దరఖాస్తులు వచ్చాయి. గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఇటీవల సింగరేణి యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

పదో తరగతి అర్హతతో నియమించే ఈ పోస్టులకు ఆగస్టు 7వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. సెప్టెంబర్ 2వ తేదీ వరకు గడువు ఉంది. దరఖాస్తుదారులు తమ హార్డ్ కాపీలను సెప్టెంబర్ 12వ తేదీలోగా సమర్పించవచ్చు. దరఖాస్తుల స్క్రూట్నీ, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉందని, అనంతరం పరీక్ష తేదీ నిర్ణయిస్తామని సింగరేణి అధికార వర్గాలు తెలిపాయి.

యాజమాన్యం వినకపోతే సమ్మెకు వెనుకాడం

సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి



మాట్లాడుతున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): ఈ నెల 31న జరిగే పూర్తిస్థాయి జేబీసీసీఐ సమావేశంలో కార్మికులకు వ్యతిరేకంగా ఒప్పందం ఉంటే తాము పూర్తిగా వ్యతిరేకిస్తామని సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. ఈవిషయంలో యాజమాన్యం వినకుంటే సమ్మెకు కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏరా ్పటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సింగరేణిలో గెలుపొం దిన జాతీయ యూనియన్ ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్ కార్మికులను మోస ం చేశాయని విమర్శించారు. కొమురయ్య, హన్మంతు, తిరుపతి, కొమురయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి, సుధాకర్, అహ్మద్ పాషా, ప్రభాకర్, నాగేశ్వర్‌రావు, గోపాల్, లక్ష్మయ్య, రాజయ్య పాల్గొన్నారు.

ఇబ్బందులు అధిగమించి లక్ష్యాన్ని చేరాలి

ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

పెద్దపల్లిఅర్బన్‌: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. హరితహారం కార్యక్రమంపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతుల నుంచి, స్థానిక ప్రజల నుంచి వస్తున్న ఇబ్బందులను అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. సమస్య మూలాలను పసిగట్టి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను సైతం చేపట్టాలని సూచించారు. మొక్కలను జియో ట్యాగింగ్ చేయాలని, జియో ట్యాగింగ్ చేయని మొక్కలను పరిగణలోనికి తీసుకోబడదని తెలిపారు. బాధ్యతలు సరిగా నిర్వర్తించని అధికారుల స్థానంలో పనిచేసే వారిని నియమించి పనులు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను ఉపేక్షించవద్దన్నారు. వర్షాకాలం పూర్తయ్యేలోగా హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్వో అశోక్‌కుమార్, డీఎఫ్‌వో కృష్ణమాచారి, రాజన్న, కీర్తిరాజవీర్, మొగులయ్య, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం సమర్థవంతంగా నిర్వర్తించాలి..

వినాయక నవరాత్రి ఉత్సవాల నిమజ్జన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వర్తించాలని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కలెక్టర్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన సమావేశంలో నిమజ్జన బాధ్యతలను పలువురు అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రెవెన్యూ అధికారులు ఫహీం, అమ్జద్‌ఖాన్, మోజెస్, మొహ్మద్ నదీం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న కంట్రోల్ రూం బాధ్యతలను విడతల వారీగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన సమయంలో ప్రజల నుంచి వచ్చే ఇబ్బందులను వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

పూర్తికాలం సేవలకు అంకితం కావాలి

పెద్దపల్లిటౌన్‌: ఉద్యోగ విరమణ చేసిన వారు సమాజసేవ పట్ల ఆసక్తి పెంచుకొని పూర్తికాలం సేవలకు అంకితం కావాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. జిల్లా వైద్యాధికారి నిమిషకవి భిక్షపతి బుధవారం ఉద్యోగవిరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో జిల్లాకు చెందిన వివిధశాఖల ఉన్నతాధికారులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణతో వయసు ఉడిగిపోలేదని, సాటి వారికి సహాయం చేయాలన్న ఆలోచన ఉంటే చాలన్నారు. అనంతరం భిక్షపతి దంపతులను అధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్, రాజన్న, చంద్రప్రకాశ్, సుదర్శన్, రవీందర్, సుధాకర్, బాలరాజు, వసంతకుమార్, యశోద, కృపాబాయి, శ్రీరామ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమానికి నర్సన్న వ్యాఖ్యాతగా వ్యవహరించి సభికులను ఆకట్టుకున్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

• ఎన్టీపీసీ ఈడీ దిలీప్‌కుమార్ దూబే



మొక్కలు నాటుతున్న ఈడీ దూబే

జ్యోతినగర్ (రామగుండం): రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడవచ్చని.. మొక్కలు నాటడంతో పర్యావరణాన్ని రక్షించవచ్చని ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ దూబే తెలిపారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు పర్మనెంట్ టౌన్‌షిప్ క్విట్ ఇండియా ఉద్యమం 75 సంవత్సరాలు చేరుకున్న క్రమంలో బుధవారం ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలో మొక్కలు నాటుట, రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడారు. రక్తదానం చేయడంతో ఆరోగ్యంకు ఎలాంటి అసౌకర్యం కలగదని అందరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు విధిగా మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు రవీంద్ర, ఏకే.జైన్, రాజీవ్ గుప్తా, సీఎంవో డాక్టర్ శశ్మితాద్యాష్, రామారావు, ఏజీఎం హెచ్‌ఆర్ రమేష్, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బీ-థర్మల్ కార్మికుల నిరసన

• ముగ్గురు చిమ్నీ, మరో ఇద్దరు టవరెక్కి ఆందోళన



విద్యుత్ కేంద్రం ఎదుట కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

రామగుండం: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల విలీనం జాబితాలో గల్లంతైన కాంట్రాక్టు కార్మికులు ఆందోళన చేపట్టారు. బుధవారం ఉదయం నుంచి బీ-థర్మల్ కేంద్రం ఎదుట ప్రభుత్వం, అధికారుల వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శించారు. విధులు బహిష్కరించి గేటు వద్ద బైఠాయించారు. ఎండీ.కరీం, ఎండీ.మోహినొద్దీన్, ఎస్‌డీ.తాహిద్ అనే కార్మికులు చిమ్నీ ఎక్కారు. ఎం.మోహన్, జె.నాగరాజు టవర్‌ఎక్కి నిరసన తెలిపారు. దీంతో విద్యుత్ కేంద్రంలో ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులతో జెన్‌కో సీఎండీ సమక్షంలో చర్చించి న్యాయం చేసేందుకు చర్యలు చేపడతామని ఎస్‌ఈ పాడిశెట్టి విజేందర్, వివిధ విభాగాలకు చెందిన ఇంజినీర్లు హామీ ఇవ్వడంతో కార్మికులు శాంతించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ విద్యుత్ కేంద్రంలో కీలక విభాగాలైన బాయిలర్, టర్బయిన్, ట్రాన్స్‌పార్మర్, యాష్‌హ్యాండ్లింగ్ విభాగాలలో విధులు నిర్వర్తించే వారికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరిగేవరకూ విద్యుత్ కేంద్రం లోకి వెళ్లేది లేదని.. తమ స్థానంలో మరొకరిని నియమించి పనులను నిర్వర్తిస్తే ఊరుకునేది లేదని స్పష్టంచేశారు.

కన్నాల 'విండో'కు ఉత్తమ అవార్డు

పాలకుర్తి(రామగుండం): కన్నాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి ఉత్తమ సొసైటీ అవార్డు లభించింది. మూడేళ్లుగా కన్నాల సొసైటీ పరిధిలోని రైతులకు సకాలంలో రుణాలు అందించడం, రికవరీ చేసినందులకు గాను ఉత్తమ అవార్డు లభించిందని సీఈవో సంపత్ తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో జరిగిన కేడీసీసీ బ్యాంక్ 96వ వారికోత్సవ సర్వసభ్య సమావేశంలో కేడీసీసీ సీఈవో సత్యనారాయణరావు చేతుల మీదుగా విండో చైర్మన్ రూ. 50 వేల బాండ్‌తో పాటు ప్రశంసపత్రాన్ని అందజేసినట్లు సంపత్ వివరించారు. ఆయన వెంట కమాన్‌పూర్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ ఉన్నారు.

గోదారి.. ఎడారి!

నీరులేక వెలవెలబోతున్న నది • గణేశ్ నిమజ్జనానికి కష్టాలు

• ఎల్లంపల్లి నీళ్లు వదలాలని సీఈకి లేఖలు



'ఖని'లో వెలవెలబోతున్న గోదావరి నది

కోల్‌సిటీ(రామగుండం): జిల్లాలో పెద్ద సంఖ్యలో గణనాథులను నిమజ్జనం చేసేది రామగుండం కార్పొరేషన్ పరిధిలోనే. అయితే గణేశ్ నిమజ్జనానికి ఈసారి కష్టాలు వచ్చాయి. గోదావరిలో నీటి ప్రవాహం తగ్గిపోవడంతో పాలకవర్గం, అధికారులు, భక్తులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే నెల 3న నిమజ్జనం ఘనంగా నిర్వహిస్తామని చెప్పిన పాలకవర్గం ఏంచేయాలో అర్థంకాక తలలు పట్టుకుంటోంది. గోదావరిలోని సింగరేణి ఇన్‌టెక్ వెల్, సమ్మక్క-సారలమ్మ గద్దెలు, గోదావరి బ్రిడ్జిపై మూడు పోట్ల నిమజ్జనం చేయడానికి బల్దియా అధికారులు ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. అయితే గోదావరిలో నీటి ప్రవాహం లేకపోడంతో ఎడారిగా మారింది. గోదావరిలో ఇప్పటి వరకు నీటిప్రవాహం లేకపోడంతో ఎడారిగా మారింది. నీళ్లు లేకపోడంతో స్నానం చేయడానికి వచ్చిన ప్రజలు నది మధ్యలోకి కష్టంగా వెళ్లి స్నానం చేయాల్సి వస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే నిమజ్జనానికి ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు తలెత్తుతాయని.. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని వదిలితే తప్ప మరోమార్గం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

నీళ్లు వదలాలని లేఖలు...

ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీళ్లు వదలాలని ప్రాజెక్ట్ సీఈకి పలువురు లేఖలు రాశారు. అయితే ఎల్లంపల్లి నుంచి నీళ్లు వదలడం సాధ్యం కాదని తెలుస్తోంది. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలు కెపాసిటీ. కానీ బుధవారం వరకు 15 టీఎంసీల వరకు మాత్రమే ప్రాజెక్ట్‌లోకి నీరు చేరింది. ఈ తరుణంలో వినాయక నిమజ్జనం కోసం ప్రాజెక్ట్ నుంచి నీటిని వదలడానికి, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకుంటారా? హైదరాబాద్‌కు నీటిని తరలిస్తున్న ప్రస్తుత తరుణంలో ఎలా స్పందిస్తారనేది ప్రశ్నర్థకంగా మారింది.

ప్రారంభంకాని ఏర్పాట్లు

నగరపాలక సంస్థ పరిధిలో వినాయక నిమజ్జనం కోసం అధికారులు ఏర్పాట్లు ప్రారంభించలేదు. సెప్టెంబర్ 3న నిమజ్జనం కోసం ఐదురోజుల ముందునుంచే సింగరేణి, ఎన్టీపీసీ, మున్సిపల్ కార్పొరేషన్, ట్రాన్స్‌కో తదితర శాఖల అధికారులు సంయుక్తంగా ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ కోరారు. కానీ.. ఇప్పటికీ ఏర్పాట్ల పనులు ప్రారంభం కాలేదు. అధికారుల్లో సరైన స్పందన లేదు. నగరంలోని అనేక రహదారి గుంతల మయంగా మారాయి. నిమజ్జనానికి కేవలం మూడు రోజుల గడువు మాత్రమే ఉండడంతో ఇప్పటికీ నగరంలోని రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చడానికి చర్యలు చేట్టలేదు. నిమజ్జనం సమయంలో రోడ్లపై ఉన్న గుంతల్లో వాహనాలు దిగబడి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

సోడెక్స్ కార్డుల పంపిణీ



కార్డులు పంపిణీ చేస్తున్న రమేశ్

జ్యోతినగర్(రామగుండం): భారత్ డిజిటల్ ఇండియాలో భాగంగా ఎన్టీపీసీ ఉద్యోగులకు సోడెక్స్ ఓచర్స్ స్థానంలో సోడెక్స్ ఈ-కార్డులను పంపిణీ చేస్తున్నట్లు ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు హెచ్‌ఆర్ హెడ్ ఏజీఎం రమేష్ అన్నారు. పరిపాలనా భవనం హాలులో బుధవారం జరిగిన కార్యక్రమంలో కార్డులు అందజేసి ఆయన మాట్లాడారు. కాగిత రహిత కార్యక్రమంలో భాగంగా ఈ-కార్డ్‌లను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సోడెక్స్ మార్కెటింగ్ మేనేజర్ రాహుల్ కార్డు పనిచేసే విధానాలను తెలియజేశారు. ఉద్యోగ సంఘం ప్రధానకార్యదర్శి ఉపేందర్ మాట్లాడుతూ యూనియన్ అభ్యర్థన మేరకు యాజమాన్యం ఓచర్స్ స్థానంలో ఈ-కార్డులను అందజేయడం పట్ల అభినందనలు తెలియజేశారు. 996 మంది ఉద్యోగులు ఈ-కార్డులను అందుకోనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉదయ్‌కుమార్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



న్యూస్ బాక్స్

అవినీతి సంఘాలకు బుద్ధి చెప్పాలి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో అవినీతి సంఘాలకు కార్మికులు బుద్ధి చెప్పాలని సీఐటీయూ ఆర్జీ–2 కార్యదర్శి ఉల్లి మొగిలి కోరారు. డివిజన్‌లోని ఓసీపీ–3 సీహెచ్‌పీలో బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ప్రసంగించారు. ఇప్పటివరకు గెలిచిన సంఘాలు యాజమాన్యం, ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ అవినీతి సంఘాలుగా మారిపోయాయన్నారు. నాయకులు ఎస్.వెంకన్న, వి.రాజేశం, ఎ.రాజన్న, సురేష్, ఓదెలు, రాజేష్, రమేశ్, రాయమల్లు పాల్గొన్నారు.

రాష్ట్రపతి అవార్డు వచ్చేదాకా కృషి చేయాలి

గోదావరిఖనిటౌన్: స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రథమ సోపాన్ నుంచి రాష్ట్రపతి అవార్డు వచ్చేదాకా నిరంతరం కృషి చేయాలని ఆర్జీ–1 డీజీఎం పర్సనల్ హనుమంతరావు కోరారు. స్థానిక బేడెన్ పావెల్ పార్క్ వద్ద బుధవారం నిర్వహిస్తున్న 4జిల్లాల 5 రోజుల క్యాంపునకు ముఖ్య అతిథిగా హాజరై స్కాట్స్ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు నిర్వహిస్తున్న క్యాంప్ నిర్వహణ, టెంట్, నాట్స్, నోట్, ఇతర కార్యక్రమాలను పరిశీలించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ సోపాన్ అనంతరం గవర్నర్, రాష్ట్రపతి అవార్డు వరకు విద్యార్థులు ప్రత్యేక సాధన చేసి సింగరేణి పేరును దేశవ్యాప్తంగా చాటాలని కోరారు. సింగరేణి సీనియర్ పీఓ గంగాధర్, క్యాంప్ ఇన్‌చార్జి భాస్కర్, రోవర్ లీడర్ రాంచందర్‌రావు, స్కాట్స్ మాస్టర్స్ సాయి నిరంజన్, సుధాకర్, రవి కిరణ్, వేణు, శక్తి కుమార్, సాజిత్, ప్రకాశ్‌రావు, కుమారస్వామి, సుగుణ రాజు, రాజేశం, మల్లమ్మ, చంద్రమౌళి, వెంకటస్వామి, అశోక్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

పాలకుర్తి: బసంత్‌నగర్ సమీపంలోని కురుమపల్లి గ్రామంలో బుధవారం కేశోరాం సిమెంట్ కర్మాగారం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కేశోరాం కంపెనీ వైద్యుడు రాము హాజరై రోగులకు పరీక్షలు నిర్వహించారు.

డిమాండ్లు పరిష్కరించాలి

పాలకుర్తి: మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సాక్షరభారత్ కోఆర్డినేటర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని బుధవారం రామగుండం జెడ్పీటీసీ కందుల సంధ్యారాణిని కలిసి విన్నవించారు. ఎంపీ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

తరుముతున్న కుక్కలు..!

జనం పరుగులు

- ఫిర్యాదు చేసినా పట్టని అధికారులు

రామగుండం నగరపాక సంస్థ పరిధిలో కుక్కలు ప్రజలను తరుముతూ దాడి చేస్తున్నాయి. స్వైరవిహారం చేస్తున్న శునకాలతో రోడ్లపై నడవాలంటేనే జనం జంకుతున్నారు. స్థానిక తిలక్‌నగర్, జవహార్‌నగర్, విఠల్‌నగర్, ఫైవింక్లయిన్ ఏరియా, పర్శరాంనగర్, రమేశ్‌నగర్, మార్కండేయకాలనీ, దుర్గానగర్, గాంధీనగర్, కాకతీయనగర్, చంద్రశేఖర్‌నగర్‌లో గ్రామ సింహాలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.



మున్సిపల్ కమిషనర్, మేయర్‌కూ తప్పని గ్రామ సింహం బెడద



సంచరిస్తున్న కుక్కలు

కోల్‌సిటీ(రామగుండం): కుక్కలు తరుముతున్నాయని, దాడి చేసి కరుస్తున్నాయని కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నివాసాలకు దూరంగా తరలించాల్సిన అధికారులు.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

ప్రత్యేక బృందం వస్తోంది



నగరంలో కుక్కల బెడద తప్పించేందుకు అతి త్వరలోనే చర్యలు చేపడతాం. మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నివాసాలకు దూరంగా కుక్కలను తరలించడానికి ప్రత్యేక బృందాన్ని రప్పిస్తున్నాం. నివాసాల సమీపంలోనే తిను బండరాలు పడేస్తుండడంతోనే కుక్కలు, పందులు వస్తున్నాయి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలి. **– కిషోర్‌కుమార్, శానిటరీ సూపర్‌వైజర్**

అధికారులు స్పందించాలి



మున్సిపల్ కార్పొరేషన్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ఏ డివిజన్‌లో చూసినా కుక్కలు గుంపులుగుంపులుగా కనిపిస్తున్నాయి. రోడ్లపై కాలినడకన వెళ్తున్నవారు, బైక్‌లపై ప్రయాణిస్తున్నవారిపై దాడి చేస్తున్నాయి. రమేశ్‌నగర్, ఎల్బీనగర్, కళ్యాణ్‌నగర్, విఠల్‌నగర్‌లో ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్యపై ఇటీవల మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాం. వెంటనే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.

– పల్లెర్ల రమేశ్‌గౌడ్, అధ్యక్షుడు, నీడ స్వచ్ఛంద సంస్థ

మొక్కల పంపిణీ

పాలకుర్తి: కన్నాలలో స్థానికులకు 350 మొక్కలు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సూర సునీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉప సర్పంచ్ పుప్పాల దయానందం, నాయకులు సూర సమ్మయ్య, కాల్వ తిరుపతి, చిన్నం శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

దీపాలు వెలగడం లేదు



గోదావరిఖని మార్కండేయకాలనీ నుంచి అడ్డగుంటపల్లి రోడ్డు వరకు ఉన్న మున్సిపల్ స్ట్రీట్ లైట్లలో కొన్ని 15 రోజులుగా వెలగడం లేదు. దీంతో రాత్రి ప్రయాణం చేస్తున్నవారు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలి.

– పవన్, సాధననగర్,
– కోల్‌సిటీ

మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి



పోస్ట్‌కార్డులు పంపుతున్న నాయకులు

గోదావరిఖనిటౌన్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక లక్ష్మీనగర్‌లోని పోస్టాఫీస్ వద్ద ఉన్న పోస్ట్‌బాక్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్ట్‌కార్డులను పంపారు. జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్యాంకుమార్‌గౌడ్ మాట్లాడారు. మూడు సంవత్సరాల క్రితం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పిన కేసీఆర్.. ఇప్పటికి చొరవ తీసుకోవడం లేదని ఆరోపించారు. కార్పొరేషన్ అధ్యక్షుడు కాంపెల్లి సతీశ్, రవీందర్‌రావు, అశోక్, ప్రవీణ్, మహేందర్, సాంబమూర్తి, రమేశ్, రాకేశ్, రాహుల్, సాయికుమార్ పాల్గొన్నారు.

పుస్తకాల అందజేత

పాలకుర్తి: పాలకుర్తి మండలం మారేడుపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఎన్టీపీసీ సీఎస్సార్‌లో భాగంగా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలను మంజూరు చేశారు. సర్పంచ్ గంగమ్మ ముఖ్య అతిథిగా హాజరై 2, 3, 4, 5 తరగతుల విద్యార్థులకు అందజేశారు.



కోల్‌సిటీ: గోదావరిఖని మార్కండేయకాలనీలోని అమృత్‌రాజ్ ఫంక్షన్ హాల్ సమీపంలో రోడ్డు పక్కన నిర్మించిన తాగునీటి పైప్‌లైన్ వాల్వు లీకేజవుతోంది. సిమెంట్ బిల్లలను తీసి నిర్లక్ష్యంగా వదిలేశారు. ప్రమాదాలు జరుగుతున్నాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010201669

సీపీఎస్ రద్దు చేయాలి

రామగుండం: ఉమ్మడి రాష్ట్ర హయాంలో 01.09.2004లో ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) రద్దు చేయాలని కోరుతూ బుధవారం పంచాయతీరాజ్ ఉద్యోగులు స్థానిక ఎంపీడీఓ ఆకుల సంజీవరావుకు వినతిపత్రం అందజేశారు.



వీఐపీ 2
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.

అర్జున్‌రెడ్డి
రాజేశ్(ఫోన్–244807)
11:00, 2:00, 6:00, 9:15.

ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
11:30, 2:30, 6:00, 9:00.

జయ జానకి నాయక
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

12



మన రామగుండం

సాక్షి పెద్దపల్లి
గురువారం । ఆగస్టు । 31 । 2017



పట్టు తప్పితే అంతే..!

జ్యోతినగర్: ఫుట్‌బోర్డుపై ప్రయాణించడం ప్రమాదమని తెలిసినా సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకునేందుకు విద్యార్థులు బస్సుల్లో ఇలా ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. గోదావరిఖని నుంచి లింగాపూర్ మోడల్ స్కూల్‌కు వెళ్లే బస్‌లో రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్ నుంచి వెళ్లే విద్యార్థులు గత్యంతరం లేక ఫుట్‌బోర్డు ప్రయాణం చేశారు. విద్యాసంస్థల వేళలకు బస్సుల సంఖ్య పెంచాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

జయజయ వినాయకా..



జ్యోతినగర్: 46వ డివిజన్ మాతంగి కాలనీలో కోలాటం ఆడుతున్న భక్తులు



జ్యోతినగర్: నర్రాశాలపల్లెలో అన్నదానం చేస్తున్న రాజ్‌ఠాకూర్ యువసేన సభ్యులు



పాలకుర్తి: శాకాంబరి అలంకరణలో బసంత్‌నగర్ రామాలయం గణేశ్



యైటింక్లయిన్‌కాలనీ:అధికారుల క్వార్టర్లలో 108 రకాల నైవేద్యాలను సమర్పిస్తున్న భక్తులు



జ్యోతినగర్: అన్నపూర్ణకాలనీ త్రిశూల్ యూత్ మండప ఆవరణలో అక్షరాభ్యాసం



గోదావరిఖనిటౌన్: ఫైవింక్లయిన్ వద్ద పూజలు చేస్తున్న భక్తులు

పంటపొలం పరిశీలన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి గ్రామంలో 3మాసాల క్రితం ఎన్టీపీసీ బూడిద పైపులైన్ పగిలిపోయి వెంకటేష్‌కు చెందిన పంట పొలాలను బూడిద కప్పేసింది. బుధవారం ఎన్టీపీసీ అధికారులు పంటపొలాన్ని పరిశీలించి 3రోజుల్లోగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ అవ్వ.. అందరికీ ఆదర్శం



మరుగుదొడ్డి నిర్మించుకున్న మల్లమ్మను అభినందిస్తున్న ఆర్ఐ శ్రీనివాస్

జ్యోతినగర్: కళ్లుండి చూడలేనివారు కొందరుంటే.. కళ్లు లేకున్నా తను అనుకున్న పని నిర్ణీత సమయంలో పూర్తి చేసిన ఈ అవ్వ అందరికీ ఆదర్శంగా నిలిచింది. పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామానికి చెందిన కొడిపెల్లి మల్లమ్మ(65) తనకు ప్రభుత్వం మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్డిని వారం రోజుల్లోనే నిర్మించుకుంది. గ్రామ ప్రత్యేక అధికారి ఆర్ఐ శ్రీనివాస్ గ్రామాన్ని సందర్శించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలోని ప్రగతిని పర్యవేక్షించారు. వారం రోజుల్లో మరుగుదొడ్డి నిర్మించుకుని అందరికి ఆదర్శంగా నిలిచిన మల్లమ్మను అభినందించారు. సెప్టెంబర్ 5లోగా అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు.

Zone Guide

విశ్వకర్మ జనసేన జిల్లా అధ్యక్షుడిగా రాజమౌళి



రామగుండం: పట్టణానికి చెందిన బైరాగి రాజమౌళిని తెలంగాణ విశ్వకర్మ జనసేన జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు ఆంజనేయులు ఉత్తర్వులు జారీ చేశారు. రాజమౌళి మాట్లాడుతూ విశ్వకర్మల అభివృద్ధికి పాటుపడతానన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షుడు రామానుజం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి సాయికుమార్, సహా య కార్యదర్శి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు శివకుమార్, భీమాచారి పాల్గొన్నారు.

కార్పొరేషన్ అధ్యక్షుడిగా మూర్తి



కోల్‌సిటీ: తెలంగాణ విశ్వకర్మ జనసేన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా అధ్యక్షుడిగా గోదావరిఖనికి చెందిన బొక్కణపెల్లి మూర్తిచారి నియామకమయ్యారు. జిల్లా అధ్యక్షుడు బైరాగి రాజమొగిళి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జనసేన బలోపేతానికి, విశ్వకర్మల అభివృద్ధితోపాటు వారిని చైనత్యపర్చడానికి పాటుపడాలని రాజమొగిళి కోరారు.

కూరగాయల ధరలు

కిలో రూ.ల్లో..

టమాటా 50, మిర్చి 30, బీరకాయ 40, కాకర 30, క్యాబేజీ 40, క్యారెట్ 50, దొండకాయ 25, వంకాయ 60, ఆలుగడ్డ 20, పాలకూర 50, తోటకూర 40, కొత్తిమీర 100, మెంతికూర 120, మునగకాయలు 80

బాణయ్య కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎంపీ సుమన్

గోదావరిఖని: సింగరేణిలో సీనియర్ కార్మిక నాయకుడు, గోదావరిఖనిలో తొలితరం కార్మికుడు మాదాసు బాణయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా.. ఆయన కుటుంబసభ్యులను పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ పరామర్శించారు. మాదాసు బాణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కెంగెర్ల మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

బస్సులపై చర్యలు తీసుకోవాలి

జ్యోతినగర్: నిబంధనలకు విరుద్ధంగా 30 కిలోమీటర్లు దాటి గోదావరిఖనికి వస్తున్న బస్సులపై చర్యలు తీసుకోవాలని, ట్రినిటి సంస్థకు చెందిన బస్సు విద్యార్థిని ఢీకొన్న ప్రమాదంపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మార్కపురి సూర్య ఎంవీఐ రంగారావుకు వినతిపత్రం అందజేశారు.





ముత్తారం మండలం వెంకటేశ్వర్లపల్లి సమీపంలో బందారపు నారాయణగౌడ్ పంటపొలం వద్ద విద్యుత్ స్తంభం వంగి ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్తంభానికి మరమ్మతులు చేయించాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440381258

కానరాని సలహా సంఘాలు

- సమావేశాలు జరగకున్నా సంతకాలతో నివేదికలు
- అర్హులకు అందని సబ్సిడీ సరుకులు

మంథని: ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా సబ్సిడీపై అందిస్తున్న సరుకులు సక్రమంగా అందేలా చూడాల్సిన ఆహార సలహా సంఘాలు అడ్రస్ లేకుండా పోయాయి. ప్రతీ మూడు నెలలకోసారి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన రేషన్‌డీలర్, వీఆర్వో, స్వశక్తి సంఘ మహిళా సభ్యులు, వార్డుసభ్యులతో సమావేశం నిర్వహించి సరుకుల పంపిణీ, ఇతరత్ర సమస్యలపై చర్చించాలి. కానీ అలా జరగడం లేదు. కొన్ని చోట్ల మాత్రం సమావేశాలు జరగకున్నా మూడు మాసాలకోసారి సమావేశం జరిగినట్లు సదరు డీలర్లు సంఘం సభ్యులచే సంతకాలు చేయించుకుని తహసీల్దార్ కార్యాలయాల్లో సమర్పిస్తున్నారు. జిల్లాల పునర్విభజన తర్వాత ఆహార సలహా సంఘాలపై ఎలాంటి ఆదేశాలు జారీకాక పోవడంతో మంథని నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో నామమాత్రంగా పాత సంఘాల సభ్యులనే కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు, సూచనలు లేకపోవడంతో వాటిని పట్టించుకోవడం లేదు. పౌరసరఫరాలు, రెవెన్యూ శాఖ అధికారుల పర్యవేక్షణ సైతం లోపించడం, ఆహార సలహా సంఘాలు పత్తా లేకపోవడంతో రేషన్ డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సబ్సిడీ బియ్యంతోపాటు ఇతర సరుకులు పక్కదారి పడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య కార్డులకు ధనికులు సైతం అనేక మంది తెల్లరేషన్ కార్డులను తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పించి పొందారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గంలో ఎక్కువ స్థాయిలో ఉన్నవారికి తెల్లరేషన్ కార్డులు జారీ అయ్యాయనే ఫిర్యాదులు వెళ్లగా అప్పటి అధికారులు విచారణ జరిపి కొన్నింటిని మాత్రమే రద్దు చేశారు. కానీ ఇంకా అనేక మంది నిబంధనలకు విరుద్ధంగా కార్డులు కలిగి ఉన్నారనే ఆరోపణలున్నాయి. సబ్సిడీ బియ్యం చాలా మంది రేషన్ డీలర్ల నుంచి తీసుకెళ్లకుండా కిలోకు రూ.10 ఎక్కువగా తీసుకుని డీలర్‌కు అప్పగిస్తున్నట్లు సమాచారం. ధనికుల వద్ద నుంచి తీసుకున్న సబ్సిడీ సరుకులను డీలర్లు వ్యాపారులకు చేరవేస్తున్నారు. ఈ అక్రమ దందా కొంతకాలంగా మంథనిలో యథేచ్ఛగా కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. సరుకులను సక్రమంగా సరఫరా చేయకపోవడమే కాకుండా లబ్ధిదారులతో నిబంధనల ప్రకారం నడుచుకోకపోవడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వం ఆహార సలహా సంఘాలను తిరిగి ప్రారంభించి పక్కదారి పడుతున్న సబ్సిడీ సరుకులను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



మంథని తహసీల్దార్ కార్యాలయం



"కొత్త జిల్లాల ఏర్పాటు అనంతరం ఆహార సలహా సంఘాల ఏర్పాటు సంబంధించి కొత్త మార్గదర్శకాలు అందలేదు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాలను పాటిస్తాం, సబ్సిడీ సరుకులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా ప్రత్యేకమైన సమాచారం ఉంటే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటా. – సుధాకర్, తహసీల్దార్, మంథని

న్యూస్ బాక్స్

మామిడి మొక్కలు పంపిణీ

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంటలో హరితహారంలో భాగంగా గ్రామస్తులకు సర్పంచ్ పులిపాక శారద బుధవారం మామిడి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీఒక్కరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పులిపాక రమేశ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్కూల్ ఫెడరేషన్ క్రీడలు

ముత్తారం: ముత్తారం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో రెండురోజులుగా నిర్వహిస్తున్న స్కూల్ ఫెడరేషన్ క్రీడలు బుధవారం ముగిసాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వేర్వేరుగా జూనియర్, సీనియర్ విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభకనబర్చిన వారిని డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు హైమావతి, నిర్మలామేరి, పీఈటీలు రజిత, సునీత, స్వప్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గుండారంలో పౌరహక్కుల దినోత్సవం

కమాన్‌పూర్: మండలంలోని గుండారం ఎస్సీ కాలనీలో అధికారులు పౌరహక్కుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు కాలనీవాసులకు హక్కులపై అవగాహన కల్పించారు. ఇతరులు దళితుల పట్ల అమార్యదగా, కించపర్చినట్లు, కూలంపేరుతో దూషిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల గట్టయ్య, సూపరింటెండెంట్ పురుషోత్తం, ఆర్ఐ. సునంద, వీఆర్వో పుష్పలత, జేపీవో బొబ్బిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం: కేశనపల్లి పంచాయతీ దరియాపూర్ శివారులోని మోడల్ స్కూల్‌లో 2017–18 విద్యాసంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదోతరగతిలో 5 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో 11, ఎంఈసీలో 32, ఎంపీసీలో 1 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

పండిత పోస్టులను అప్‌గ్రేడ్ చేయండి

మంథని: పండిత పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పండితులకే దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బుధవారం పోస్టు కార్డుల ద్వారా పండితులు ముఖ్యమంత్రికి విన్నపం చేశారు. స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పండితులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన 17, 18 జీవోల్లో పండితుల పదోన్నతుల కార్యాచరణ రూపొందించలేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ మంథని మండల శాఖ అధ్యక్షుడు వకుళాభరణం నరేశ్‌కుమార్, ప్రధానకార్యదర్శి ఎలికేటి శరత్‌బాబు, పండితులు రమేశ్, దేవేందర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, విజయలక్ష్మి, పద్మ, విజయ తదితరులు పాల్గొన్నారు. కాగా డీటీఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పోచయ్య, ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు నరసింహారావు మద్దతు తెలిపారు.



పోస్టుకార్డులతో నిరసన తెలుపుతున్న పండిత ఉపాధ్యాయులు

కేడీసీసీ బ్యాంక్ ఏర్పాటు చేయాలి

ముత్తారం: మండల కేంద్రంలో కేడీసీసీ బ్యాంక్ ఏర్పాటు చేయాలని ఆప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుకు సింగిల్‌విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి బుధవారం వినతిపత్రం అందజేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన కేడీసీసీ సర్వసభ్య సమావేశానికి హాజరైన రవీందర్‌రావున ుకలిసి మండల ప్రజల కోరిక మేరకు ముత్తారంలో కేడీసీసీ బ్యాంకు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశామన్నారు. ఎస్‌బీఐ ఒకే బ్యాంక్ ఉండడంతో ప్రజలకు సరైన సమయంలో సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని వివరించినట్లు తెలిపారు. ఈమేరకు స్పందించిన రవీందర్‌రావు ముత్తారంలో బ్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిస్తానని హామీ ఇచ్చారని రాజిరెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా ముత్తారం పీఏసీఎస్ 95శాతం రుణాలు వసూలు చేసి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మొదటి స్థానం సాధించినట్లు, ఇందుకు కృషి చేసిన సింగిల్‌విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డిని రవీందర్‌రావు సన్మానించారు.



కొండూరికి వినతిపత్రం అందిస్తున్న గుజ్జుల రాజిరెడ్డి

లోకల్ వాయిస్

విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి



కమాన్‌పూర్ మండలం గుండారం రిజర్వాయర్‌కు వెళ్లే దారి, రిజర్వాయర్ కట్టపై విదుత్ దీపాలు ఏర్పాటు చేయాలి. గణేశ్ నిమజ్జనం సందర్భంగా మండలంలోని విగ్రహాలే కాకుండా రామగిరి, పెద్దపల్లి, రామగుండం మండలాల నుంచి తీసుకువచ్చి గుండారం రిజర్వాయర్‌లో నిమజ్జనం చేస్తారు.

– ఆకుల ఓదెలు, గుండారం

జిమ్‌ను వినియోగంలోకి తీసుకురావాలి



కమాన్‌పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో గదుల కొరతతో మూలనపడేసిన జీమ్‌ను అందుబాటులోకి తీసుకురావాలి. లక్షల విలువ చేసే జిమ్ పరికరాలను గదిలో మూలనపడేయంతో యువతకు వ్యాయమం అందని ద్రాక్షగా మారింది.

– కాడిపెల్లి సుమన్, కమాన్‌పూర్

వెండితెర



వీఐపీ2
శ్రీనివాస(ఫోన్–241688)
అర్జున్‌రెడ్డి
రాజేశ్(ఫోన్–244807)
ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
జయ జానకి నాయక
ఊర్వశి(ఫోన్–244885)
కమాన్‌పూర్
లై
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.



లద్నాపూర్‌లో గణపతి హోమం నిర్వహిస్తున్న భక్తులు



లక్కారంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



సెంటినరీకాలనీలో పూజల్లో పాల్గొన్న భక్తులు

గణపతికి ఘనమైన పూజలు

మంథని/ముత్తారం/కమాన్‌పూర్/సెంటినరీకాలనీ: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరోరోజు బుధవారం ఆదిదేవుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథునికి ఇష్టమైన వంటకాలను వండిపెట్టి చల్లంగా చూడాలని వేడుకున్నారు. గణక్ యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే టీఆర్‌ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గౌడ్స్ వీధిలో ప్రతిష్ఠించిన వినాయకుని వద్ద పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. ముత్తారం: ముత్తారం మండలం లద్నాపూర్‌లోని శ్రీదేవి భూదేవి సహిత గోదారంగనాయక, శివనాగేంద్ర ఆలయ ఆవరణలో అర్చకులు శ్రీనివాసాచార్యుల వేదమంత్రాలతో శ్రీలక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. భక్తులు కుటుంబసమేతంగా మంగళహారతులతో వచ్చి పాల్గొన్నారు. లక్కారం ఎస్సీ కాలనీలోని వినాయక మండపం వద్ద శ్రీలక్ష్మి గణపతి సమితి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కమాన్‌పూర్ మండలంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. రామగిరి మండలం సెంటినరీకాలనీలోని విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో జోన్–1లో ఏర్పాటు చేసిన మండపంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. మంథని సర్పంచ్ పుట్ట శైలజ ప్రత్యేక పూజలు చేశారు. నాగెపల్లిలో పద్మశాలి సేవాసంఘం ఆధ్వర్యంలో, పన్నూరులో గ్రామస్తుల సహకారంతో అన్నదానం నిర్వహించారు.



మంథని: గణక్ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణపతి

కనీస సామర్థ్య సాధనపై శిక్షణ

ముత్తారం: మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులకు కనీస సామర్థ్య సాధనపై శిక్షణ నిర్వహించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన స్కూల్‌కాంప్లెక్స్ సమావేశంలో రీసోర్స్‌పర్సన్లు గిరిధర్, రవీందర్‌రెడ్డి, రవి శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు కనీస సామర్థ్య సాధనకై తెలుగు, హిందీ, ఫిజిక్స్, సోషల్ సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులకు పునర్వ్యమర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు హైమావతి, నిర్మలామేరి తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు గ్రామాల్లో రుబెల్లా టీకాలు

ముత్తారం: ముత్తారం మండలంలోని 8 గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం చిన్నారులకు వైద్యసిబ్బంది రుబెల్లా(ఎంఆర్) టీకాలు వేస్తారని మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ప్రణవ్ తెలిపారు. మండలంలోని బుధవారంపేట(రామయ్యపల్లి), రాజాపూర్, ఇప్పలపల్లి(రామకృష్ణాపూర్), సీతంపేట, ఖమ్మంపల్లి, రంగయ్యపల్లి, జిల్లెల్లపల్లి, సందరెల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు టీకాలు వేస్తారని వివరించారు.

లబ్ధిదారుల ఎంపికకు నేడు ఇంటర్వ్యూలు

ముత్తారం: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఆంధ్రాబ్యాంక్ బేగంపేట, కేడీసీసీ మంథని, ఎస్‌బీఐ ఏడీబీ మంథని బ్యాంక్‌ల పరిధిలోని యూనిట్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది.

నేడు మంథనిలో డయల్ యువర్ డీఎం

మంథని: మంథని ఆర్టీసీ డిపోలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు. ప్రయాణికులు సూచనలు, సలహాలు, ఫిర్యాదులను 9959225923 నంబర్‌కు తెలియజేయాలని పేర్కొన్నారు.

ముగిసిన మండలస్థాయి పాఠశాలల క్రీడలు

మంథని: మంథనిలో మూడు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి పాఠశాలల క్రీడలు బుధవారంతో ముగిసాయి. వివిధ పాఠశాలలకు చెందిన 14, 17 ఏళ్ల లోపు వయస్సు గల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. 14, 17 లోపు వయస్సు గల విద్యార్థుల్లో కబడ్డీలో మంథని గురుకుల పాఠశాల మొదటి స్థానంలో నిలవగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల రెండో స్థానం సాధించింది. అలాగే ఖోఖోలో 17ఏళ్ల లోపు విభాగంలో గురుకుల పాఠశాల ప్రథమ, గుంజపడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ, 14లోపు విభాగంలో మంథని గురుకుల పాఠశాల ప్రథమ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచింది.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సీఐ నటేశ్

వాలీబాల్‌లో మంథని ఎక్లాస్‌పూర్ పాఠశాల ప్రథమ, మంథని బాలికల ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సంపాదించుకుంది. కాగా వచ్చే నెల 1 నుంచి 4 వరకు జోనల్ స్థాయి క్రీడలు నిర్వహిస్తామని క్రీడల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య తెలిపారు. మంథని సీఐ నటేష్‌గౌడ్, ఎంఈఓ లక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవు నోటీసు

ముత్తారం: ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సెప్టెంబర్ 1న సామూహిక సెలవు నోటీసును ఎంపీడీవో విజయ్‌కుమార్‌కు బుధవారం అందజేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం పాటించాలని టీసీపీఎస్ ఈఏ ఇచ్చిన పిలుపు మేరకు కార్యాలయ ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టినట్లు వారు తెలిపారు.



సామూహిక సెలవు నోటీసు అందిస్తున్న ఉద్యోగులు

అంగన్‌వాడీ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్ కల్పించాలి

- అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి

మంథని: 60 ఏళ్లు దాటిన అంగన్‌వాడీ ఉద్యోగులకు వన్‌టైం సెటిల్‌మెంట్ పేరుతో టీచర్‌కు రూ.60 వేలు, ఆయాకు రూ.30 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అలా కాకుండా వారి సేవలను గుర్తించి రిటైర్‌మెంట్ బెనిఫిట్ కల్పించాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి డిమాండ్ చేశారు. బుధవారం మంథనిలో ఆమె మాట్లాడారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖలో 30 ఏళ్లుగా పనిచేస్తున్న వారికి తెలంగాణ రాష్ట్రంలోనైనా న్యాయం జరుగుతు ందనుకుంటే చేసిన పనికాలాన్ని బట్టి ఇం టికి పంపాలని చూడటం అన్యాయమన్నారు. ఆమె వెంట సీఐటీయూ నాయకులు బూడిద గణేశ్, కవిత, కిషన్ తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న ఎస్వోటూ జీఎం

రామగిరి(సెంటినరీకాలనీ): పర్యావరణ పరిరక్షణలో ప్రతీఒక్కరూ భాగస్వాములై పాటు పడాలని ఎస్వోటూ జీఎం పి.శ్రీనివాస్ అన్నారు. హరితహారంలో భాగంగా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయితీ పరిధిలోని రాంనగర్‌లో బుధవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అందరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలే మానవాళికి జీవనాధారమని మొక్కల యొక్క విశిష్టతను వివరించారు. సుమారు 500 మామిడి, 200 ఉసిరి మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్వీరాల్‌మెంట్ అధికారి ప్రభాకర్, పీఎం శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాస్, ఫారెస్ట్ అధికారి సదయ్య, సర్పంచ్ బోగె లింగయ్య, ఎంపీటీసీ పల్లె ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

డీపీవోకు గ్రామస్తుల ఫిర్యాదు

ముత్తారం: మచ్చుపేటలో పంచాయతీ నిధులు దుర్వినియోగంపై చేపడుతున్న విచారణను ప్రజల సమక్షంలో బహిరంగంగా చేయించాలని జిల్లా పంచాయతీ అధికారి వేముల సుదర్శన్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామపంచాయతీకి సంబంధించిన నిధులు దుర్వినియోగమయ్యాయని కాసు లాలుకుమార్ ఫిర్యాదు మేరకు విచారణ డీపీవో విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని జారీ చేసిన ఆదేశాలతో ఇన్‌చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్ మంగళవారం గ్రామాన్ని సందర్శించి పంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకుని వెళ్లారు. అయితే ఇన్‌చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్ తన నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తానని చెప్పడం పట్ల తమకు అనుమానం కలుగుతోందని, దీనిపై గ్రామంలోనే ప్రజల సమక్షంలో బహిరంగ విచారణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డీపీవోకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.



కొత్తపల్లి పీహెచ్‌సీ
కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

సాక్షి విజిట్

వైద్యం.. చోద్యం

పీహెచ్‌సీల్లో వెక్కిరిస్తున్న వైద్యుల కొరత
అందుబాటులో లేని సిబ్బంది
భయపెట్టిస్తున్న సీజనల్ వ్యాధులు
పెరుగుతున్న రోగుల సంఖ్య
ముందు చూపులేని వైద్యశాఖ
సిబ్బందే రోగులకు మందులిస్తున్న వైనం

వర్షాకాలం సగానికి వచ్చింది. వారం రోజులపాటు వర్షాలు ముసురుకున్నాయి. వాతావరణ మార్పులతో సీజనల్‌వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంత రోగులు పీహెచ్‌సీలకు పరుగు తీస్తున్నారు. తీరా అక్కడికి వెళ్లాక వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. పీహెచ్‌సీల్లో వైద్యులకొరత తీవ్రంగా ఉంది. వర్షాకాల వ్యాధులపై వైద్యశాఖ ముందు చూపు వహించకపోవడంతో రోగులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. చాలా ప్రాంతాల్లో వైద్యులు డెప్యుటేషన్‌పైనే పని చేస్తున్నారు. దీంతో అక్కడి సిబ్బంది, నర్సులే రోగులను పరీక్షించి మందులు అందిస్తున్నారు. చేసేదేమిలేక రోగులు అక్కడి నుంచి ప్రయివేటు ఆస్పత్రికి పయనమవుతున్నారు. బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పీహెచ్‌సీలను 'సాక్షి' విజిట్ చేయగా పలు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి..

కరీంనగర్

సౌకర్యాల కొరత

టవర్‌సర్కిల్(కరీంనగర్): కరీంనగర్ ఉమ్మడి మండలంలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. నగరంలోని మోర్తాజ్‌ఖాన్ ఏరియా, కట్టరాంపూర్, బుట్టి రాజారాం కాలనీలతో పాటు కొత్తపల్లి మండల కేంద్రంలో పీహెచ్‌సీలు ఏర్పాటు చేశారు.

పెరుగుతున్న రోగుల సంఖ్య...

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వస్తుండడంతో రోగుల తాకిడి కూడా పీహెచ్‌సీలకు పెరిగింది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పీహెచ్‌సీలు పనిచేస్తున్నాయి. ప్రతి రోజు ఒక్కో పీహెచ్‌సీకి 100కు పైగా రోగులు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే సరిపడా సౌకర్యాలు లేకపోవడంతో సెలయిన్ ఎక్కించేందుకు, ఇంజక్షన్ చేసేందుకు ఇబ్బందిగా మారుతోంది. రోగుల సంఖ్య పెరిగినప్పటికీ సెలాయిన్స్, ఆంటిబయోటిక్స్ కొరత ఉంది. ఆసుపత్రి పరిసరాలు బాగానే ఉన్నా టాయిలెట్లు కంపు కొడుతున్నాయి. పరిశుభ్రత లోపించినట్లు రోగులు చెబుతున్నారు.

జగిత్యాల

సమస్యల ఆస్పత్రులు


రాయికల్‌లోని 30 పడకల ఆస్పత్రి

జగిత్యాల: జగిత్యాల నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ముఖ్యంగా ఈ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరతతో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజల కోసం ప్రభుత్వం పీహెచ్‌సీలను ఏర్పాటు చేసినప్పటికీ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. జగిత్యాల నియోజకవర్గంలో మూడు పీహెచ్‌సీలు ఉన్నాయి. కల్లెడ, సారంగాపూర్ మండల కేంద్రంలో, రాయికల్ మండల కేంద్రంలో పీహెచ్‌సీలు ఉన్నాయి. ఇందులో సారంగాపూర్ మండలంలో 24/7 ఆస్పత్రి కాగా రాయికల్ 30 పడకల ఆస్పత్రి కలిగి ఉంది. కల్లెడ ఆస్పత్రిలో ముగ్గురు వైద్యులుండాల్సి ఉండగా ఒక్కరే ఉన్నారు. మొత్తం 12 సబ్ సెంటర్లలో సబ్‌సెంటర్లు ఉన్నాయి. ఇద్దరు ఏఎన్‌ఎంలు ఖాళీగా ఉన్నాయి. ఐదుగురు సూపర్‌వైజర్లకు ఇద్దరే ఉన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని 27/7 ఆస్పత్రిలో ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒక డాక్టరే ఉన్నారు. 16 మంది ఏఎన్‌ఎంలు ఉండాల్సి ఉండగా నలుగురు ఖాళీగా ఉన్నారు. హెల్త్ అసిస్టెంట్లు పోస్టులు మూడు ఖాళీగా ఉన్నాయి. ఇది 24 గంటలు ఉండే ఆస్పత్రి కావడంతో దీనికి నిత్యం 30–40 మంది రోగులు వివిధ గ్రామాల నుంచి వస్తుంటారు. వైద్యులు లేకపోవడంతో నర్సులే చిన్నపాటి వైద్యం చేసి మందులు అందజేస్తారు. రాయికల్ పీహెచ్‌సీ 30 పడకల ఆస్పత్రి కావడంతో రోగుల తాకిడి ఎక్కువగా ఉంది. ఇందులో ఐదుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా రెండు ఖాళీగా ఉన్నాయి. రెండు ఏఎన్‌ఎంలు ఖాళీగానే ఉన్నాయి.

సిరిసిల్ల

ప్రాణాలతో చెలగాటం

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల నియోజకవర్గంలో 8 ఆరోగ్య కేంద్రాలున్నాయి. పట్టణంలోని అంబేద్కర్‌నగర్, సుందర య్యానగర్, తంగళ్లపల్లి, నేరెళ్ల, చీర్లవంచలో పోత్గల్, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేటలో పీహెచ్‌సీలు పని చేస్తున్నా యి. అన్ని పీహెచ్‌సీల్లో ఏఎన్ఎంల కొరత ఉంది. కొన్నింటిలో ల్యాబ్‌టెక్నీషియన్స్, సీహెచ్‌వోల కొరత ఉంది. సిరిసిల్ల అంబేద్కర్‌నగర్‌లో పర్మినెంట్ వైద్యుడు అందుబాటులో లేడు. దీంతో చాలా రోజులుగా రోగులు ఇబ్బందులు పడుతున్నారు. సమయానికి వైద్యుడు రాక గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. గిరిజనులు ఎక్కువగా ఉండే ఎల్లారెడ్డిపేట పీహెచ్‌సీలో పాము, కుక్క కాటు మందులు అందుబాటులో లేవు.


శిథిలావస్థలో సిరిసిల్ల అంబేద్కర్‌నగర్ పీహెచ్‌సీ

కాలంచెల్లిన మందులు

పట్టణంలోని సుందరయ్యనగర్‌లో కాలం చెల్లిన మందులనే పంపిణీ చేస్తున్నారు. మందులు కాలవ్యవధి తీరడానికి నెల రోజుల ముందే వాటిని రోగులకు పంపిణీ చేయవద్దన్న నిబంధన పాటించడం లేదు. సెప్టెంబర్ వరకే కాలం తీరనున్న మందుల పంపిణీ యథేచ్ఛగా సాగుతోంది. అయితే జిల్లా వ్యాప్తంగా మందుల కొరత లేదని డీఎంఅండ్‌హెచ్‌వో రాపెల్లి రమేశ్ తెలిపారు.

వేములవాడ

రోగులు ఎక్కువ... వైద్యులు తక్కువ

వేములవాడ: వేములవాడ నియోజకవర్గంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. నియోజకవర్గంలోని వేములవాడ తోపాటు చందుర్తి, కోనరావుపేట తోపాటు చొప్పదండి నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి మండల కేంద్రంతో పాటు విలాసాగర్, కొదురుపాకలో పీహెచ్‌సీలు ఉన్నాయి. వ్యాధుల సీజన్‌కాబట్టి ఎక్కడ చూసినా రోగులతో కిటకిటలాడుతున్నాయి.వేములవాడ పీహెచ్‌సీలో ఒక్కరోజే 189 మంది రోగులు వివిధ వ్యాధులకు పరీక్ష చేయించుకున్నారు. ఇందులో 100కుపై మహిళలే ఉన్నారు. కానీ ఇక్కడ గైనకాలజిస్ట్ అందుబాటులో లేరు. కోనరావుపేట ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది లేరు. ఇక్కడ వైద్యాధికారి పోస్టు కొన్నేళ్లుగా ఖాళీగా ఉంది.ఉన్న ఒక్కవైద్యాధికారి 21 గ్రామాల్లో విధులు నిర్వర్తించడం కష్టంగా మారింది.


వేములవాడ పీహెచ్‌లో రోగుల రద్దీ

ధర్మపురి

నర్సులే.. డాక్టర్లు

గొల్లపల్లి(ధర్మపురి): నియోజకవర్గంలోని పలు పీహెచ్‌సీల్లో పరిపాలన గాడితప్పింది. డాక్టర్లు లేకపోవడంతో నర్సులే వైద్యాధికారి అవతారం ఎత్తుతున్నారు. నియోజకవర్గంలో గొల్లపల్లి, ధర్మపురి, వెల్గటూరు, పెగడపల్లి మండలాల్లో పీహెచ్‌సీలు ఉన్నాయి. గొల్లపల్లి ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ప్రియాంక దీర్ఘకాలిక సెలవులపై వెళ్లారు. ఇన్‌చార్జి వైద్యాధికారి పట్టించుకోకపోవడంతో వైద్య సేవలు అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యుల లేకపోవడంతో ఇక్కడి వచ్చిన రోగులు ఇచ్‌చార్జి స్టాఫ్‌నర్సు ఇచ్చిన మందులతోనే సరిపెట్టుకుంటున్నారు. ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ నిరుపయోగంగా ఉంది. వెల్గటూర్‌లో పీహెచ్‌సీలో ఇద్దరికి ఒక్క డాక్టరే అందుబాటులో ఉన్నారు.

చొప్పదండి

రక్త పరీక్షలు లేవు

చొప్పదండి: నియోజకవర్గంలో చొప్పదండి, గంగాధర, కొడిమ్యాల, మల్యాల, రామడుగు పీహెచ్‌సీలు ఉన్నాయి.ఆయా పీహెచ్‌సీల్లో కాలం చెల్లిన మందుల పంపిణీ విధానానికి చెల్లుచీటి పలికేలా ప్రభుత్వం ప్రారంభించిన ఈఔషధ్ విధానం సత్ఫలితాలనిస్తోంది. చొప్పదండి పీహెచ్‌సీలో రోగులకు మందులన్నీ ఆధార్‌కార్డు ఆధారంగా అందిస్తున్నారు. ఆస్పత్రిలో 45 మంది రోగులకు రక్త పరీక్షలు చేయగా, నెగెటీవ్ వచ్చినట్లు వైద్యులు చెప్పారు. టైఫాయిడ్ పరీక్ష కేంద్రం లేక పోవడంతో టైఫాయిడ్ జ్వరబాధితులు కరీంనగర్‌కు, ప్రయివేటు ఆస్పత్రికి వెళ్తున్నారు.

మల్యాల ఆస్పత్రి కిటకిట

మల్యాలలోని పీహెచ్‌సీకి నిత్యం 120 వరకు జ్వర పీడితులు రావడంతో ఆసుపత్రి కిటకిటలాడుతోంది. మందుల కొరత లేనప్పటికీ నెల రోజుల క్రితం ల్యాబ్ టెక్నీషియన్ బదిలీపై వెళ్లడంతో రక్త పరీక్షలు చేసే అవకాశం లేకుండా పోయింది. నెల రోజులుగా గర్భిణీ స్త్రీలకు కూడా ఎటువంటి పరీక్షలు నిర్వహించడం లేదని తెలిపారు. ఇద్దరు వైద్యులు సేవలు అందించాల్సి ఉండగా ఒక్కరే అందుబాటులో ఉన్నారు.

రామగుండం

సిబ్బందే వైద్యులు

గోదావరిఖని: రామగండం నియోజకవర్గ పరిధిలో బసంత్‌నగర్, పుట్నూర్, రామగుండం పీహెచ్‌సీలు ఉన్నాయి. రెండు పీహెచ్‌సీల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో చికిత్సకు వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. బసంత్‌నగర్ పీహెచ్‌సీకి నిత్యం 100కు పైగా రోగులు వస్తారు. వీరిని పరీక్షించేందుకు స్థానికంగా డాక్టర్ అందుబాటులో లేరు. సిబ్బందే రోగులనుపరీక్షించి అవసరమైన మందులు అందిస్తున్నారు. పుట్నూర్ పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్ లేరు. ఇక్కడికి నిత్యం 60మందికి పైగా రోగులు వస్తుంటారు. ల్యాబ్‌టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంతో రెగ్యులర్‌గా వచ్చే గర్భిణులను పరీక్షల కోసం బసంత్‌నగర్ పీహెచ్‌సీకి పంపుతున్నారు. రామగుండం పీహెచ్‌సీలో నిత్యం 70మందికి పైగా రోగులకు పరీక్షలు చేస్తున్నారు. నిత్యం 15మందికి రక్తనమూనాలు సేకరిస్తున్నారు. అవసరం ఉన్న వారికి మందులు అందిస్తున్నారు.


బసంత్‌నగర్ పీహెచ్‌సీలో రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

ప్రసూతికి పట్టణానికే..

మాన కొండూర్

మానకొండూర్: నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే గర్భిణుల ప్రసూతి అవసరాలకు పీహెచ్‌సీల్లో గైనకాలజిస్ట్ లేకపోవడంతో ప్రసూతికి పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. నియోజకవర్గంలో మానకొండూర్, వెల్ది, శంకరపట్నం, తిమ్మాపూర్ మండలాలతోపాటు చిగురుమామిడిలో పీహెచ్‌సీలు ఉన్నాయి. మానకొండూర్ పీహెచ్‌సీ ఇరుకుగా ఉండడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి మొత్తం సామగ్రితో నిండుకుంది. రోగుల తాగునీటి అవసరాలు తీర్చే బోరు పనిచేయడం లేదు. ఇక్కడ గైనకాలజిస్టు ఉన్నా, సిజేరియన్‌కు కరీంనగర్‌కే రెఫర్ చేస్తున్నారు.శంకరపట్నంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. ఆపరేషన్ పరికరాలు అందుబాటు లో లేవు. తిమ్మాపూర్ పీహెచ్‌సీ రోగులకు అందుబాటులో లేదు. 15 బెడ్లు ఉండాల్సి ఉండగా, 7 మాత్రమే ఉన్నాయి. హుస్నాబాద్ నియోజకవరక్గంలోని చిగురుమామిడి పీహెచ్‌సీలో జ్వరపీడితుల సంఖ్య సాధారణంగా ఉంది. గైనకాలిజిస్టు, మత్తు డాక్టరు అందుబాటులో లేరు.


ఇరుకుగా ఉన్న మానకొండూర్ పీహెచ్‌సీ

మందులున్నా ఇచ్చేవారు లేరు

పెద్దపల్లి

పెద్దపల్లి: నియోజకవర్గంలో 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఆయా ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని పంపిణీ చేసే సిబ్బంది సంఖ్య తక్కువగా ఉంది. పెద్దపల్లి మండలంలో రాగినేడు, రాఘవాపూర్ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రిలో సేవలు అంతంత మాత్రమే లభిస్తున్నాయి. ఇక్కడికి ఎక్కువగా జ్వరపీడితులు, కుక్కకాటు, తేలుకాటు, పాముకాటుకు వైద్యం కోసం వస్తుంటారు. వీరికి కావలసిన వైద్యచికిత్స అందుబాటులో లేకపోవడంతో ప్రాణాలు చేతిలో పెట్టుకుని కరీంనగర్‌కు పరుగు తీస్తున్నారు. ఆసుపత్రిలో ప్లేట్‌లెట్ కౌంటింగ్ మిషన్ నిరుపయోగంగా ఉంది. సుల్తానాబాద్ ఆస్పత్రిలో నాల్గవ తరగతి ఉద్యోగుల ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. గర్రెపల్లి ఆస్పత్రిలో మహిళా డాక్టరు అందుబాటులో లేరు. ఎలిగేడు పీహెచ్‌సీలో షుగర్ మాత్రలు అందుబాటులో లేవు. ధర్మారం మండల నందిమేడారం ఆస్పత్రిలో సూపర్‌వైజర్, ఫార్మాసిస్టు, ముగ్గురు ఏఎన్‌ఎంల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.


పెద్దపల్లి మండలం రాఘవాపూర్ పీహెచ్‌సీ

నిర్లక్ష్యపు జబ్బు

మంథని

మంథని: నియోజకవర్గంలో గద్దలపల్లి, ముత్తారం, కమాన్‌పూర్, బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. గద్దలపల్లి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు విధుల్లో ఉండాల్సి ఉండగా ఒకరిని బేగంపేటకు డెప్యుటేషన్‌పై పంపించారు. ఉన్న ఒక్కరు సెలవుపై వెళ్లారు. ముత్తారం పీహెచ్‌సీ 24 గంటలు పనిచేయాలి. ఒక్కడే వైద్యుడు అందుబాటులో ఉండడంతో ఆయన ఉదయం ఓపీ సేవలు ముగించుకొని వెళ్తున్నాడు. అత్యవసర పరిస్థితుల్లో డ్యూటీ నర్సులే పరీక్షిస్తున్నారు. ఇక్కడ ఆరునెలల క్రితం డ్యూటీ నర్సు ఫోన్‌మాట్లాడుతూ గర్భిణికి పురుడుపోసింది. రక్తస్రావమై బాలింత మృతి చెందింది. ఇంత జరిగినా ఇక్కడ మార్పు రాలేదు. ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో రక్త, మూత్ర పరీక్షలు బయటకు చీటి రాస్తున్నట్లు రోగులు తెలిపారు. బేగంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సరిపడా సిబ్బంది లేరు. డివిజన్‌లోని పీహెచ్‌సీల్లో గడిచిన మూడు మాసాల్లో 350 మంది జ్వరపీడుతులకు మలేరియా పరీక్షలు చేశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నా ఇవ్వడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు.


కమాన్‌పూర్ ఆస్పత్రిలో వైద్యురాలి కోసం వేచిచూస్తున్న రోగులు

అంతా.. డెప్యుటేషనే..!

కోరుట్ల

కోరుట్ల: కోరుట్ల నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ డెప్యుటేషన్‌పై పనిచేస్తున్న సిబ్బంది ఉన్నారు. రెగ్యులర్ డాక్టర్లు, స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ కాకపోవడంతో రోగులకు అవస్థలు తప్పడం లేదు. కోరుట్ల మండలంలోని అయిలాపూర్ పీహెచ్‌సీలో బుధవారం 62 మంది పేషేంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు.డాక్టర్, కంపౌండర్, ఆరోగ్య విస్తరణ అధికారి డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు. రెండు స్టాఫ్‌నర్సు పోస్టులు, ఫార్మాసిస్టు పోస్టు ఖాళీగా ఉన్నాయి. మల్లాపూర్ పీహెచ్‌సీలో బుధవారం 66 మంది ఔట్‌పేషేంట్లను పరీక్షించారు. ఇక్కడ ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒక్కరు మాత్రమే పనిచేస్తున్నారు. మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ పీహెచ్‌సీలో బుధవారం ఓపీ 25 ఉంది. ఇన్‌పేషేంట్లు 10 మంది ఉన్నారు. రెగ్యులర్ డాక్టర్, స్టాఫ్ నర్సు, పార్మాసిస్టు ఉన్నారు. ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు ఉండాలి. ఒక్కరు సెలవులో ఉన్నారు. ఇంకో డాక్టర్ పోసు నింపలేదు. బుధవారం 80 మంది ఔట్‌పేషేంట్లను పరీక్షించారు.


మల్లాపూర్ పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న అధికారులు

హెడ్‌నర్సే ఫార్మసిస్ట్

హుజూ రాబాద్

హుజూరాబాద్: వారంరోజులు కురిసిన వర్షానికి సీజనల్‌వ్యాధులు పెరిగిపోయాయి. నియోజక వర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగుల సంఖ్య ఎక్కువైంది. హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్ పీహెచ్‌సీ పరిధిలో 11 సబ్‌సెంటర్లు ఉండగా, రోజుకు 30 నుంచి 40 మంది రోగులు జ్వరం, జలుబు, ఒళ్లు నొప్పులతో వస్తున్నారు. వీణవంక మండలంలో చల్లూరు, వీణవంక పీహెచ్‌సీలు ఉన్నాయి. వీణవంకలో ఒక్కడే వైద్యుడు ఉన్నాడు. చల్లూరులో ఇదే పరిస్థితి. జమ్మికుంట మండలంలోని వావిలాల పీహెచ్‌సీ పరిధిలో 12సబ్‌సెంటర్లు ఉండగా నిత్యం 60 నుంచి 70 మంది వస్తున్నారు. మూడు నెలలుగా ఒక్కరే వైద్యుడు విధులు నిర్వహిస్తున్నాడు. దీంతో రోగులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. సైదాపూర్ పీహెచ్ పరిధిలో 10 సబ్‌సెంటర్లు ఉన్నాయి.4 నెలలుగా ఫార్మసిస్ట్ లేకపోవడంతో హెడ్‌నర్సు ఫార్మసిస్ట్ విధులు నిర్వహిస్తోంది. ఇల్లందకుంటలో ఉన్న పీహెచ్‌సీలో అన్ని సదుపాయాలు ఉన్నాయి. రెండు రోజులుగా రోగుల తాకిడి ఎక్కువగా ఉందని వైద్యులు తెలిపారు.


వైద్యుని పోస్టు అవసరమున్న వీణవంక పీహెచ్‌సీ